Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 212 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 29-08-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

సత్య మేవ జయతే తెలుగు దినపత్రికలో పనిచేయుటకువిలేకరులు కావలెను..వికారాబాద్.జిల్లా వ్యాప్తంగా వికారాబాద్ మండలం దారుర్, పరిగి, నియోజకవర్గం. పూడూర్. నవాబ్ పేట్. మర్పల్లి. కొడంగల్. కోట్ పల్లి. బంటారం.తాండూర్. నియోజకవర్గం. ప్రతి మండలంలో పనిచేయుటకు యువతి యువకులు కావలెను. కొత్త వారికీ మరియు. అనుభవం ఉన్న వారికీ అవకాశం ఇవ్వబడును. టైమ్ పాస్ కోసం ఫోన్ చేయవద్దు.. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.

1.జె. భాస్కర్. సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్.

2.వికారాబాద్ జిల్లా. స్టాఫ్ రిపోర్టర్ కిందొడ్డి. అంజయ్య ఫోన్ నెంబర్ 9573042872...

## ముప్పు తొలగలేదు..
# అప్రమత్తంగా ఉండండి

హైదరాబాద్ : వర్షాల వల్ల ఎంత నష్టం వచ్చింది అనే దానిపై పూర్తిగా నివేదిక సిద్ధం చేసి మరమ్మతుల చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన అనంతరం మెదక్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చిన్న కష్టమొచ్చి నా అధికారులు అప్రమత్తంగా ఉండి వారికి తక్షణ సేవలు అందించేలా చూడాలని సిఎం సూచించారు. మెదక్ జిల్లా లో జరిగిన నష్టంపై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వరదముప్పు ఇంకా పోలేదని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రోడ్లు తెగిన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి రవాణా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని సిఎం రేవంత్ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చూడాల్సి న బాధ్యత మనందరిపై ఉందని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

- నష్టంపై పూర్తి నివేదిక సిద్ధం చేసిమరమ్మతులు చేపట్టండి
- హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి
- ప్రజలకు ఏ చిన్న కష్టం వచ్చినా..తక్షణంసేవలు అందించడానికి సిద్ధంగా ఉండండి
- మేడిగడ్డపై సాంకేతిక కమిటీసూచనల ప్రకారం చర్యలు
- కాళేశ్వరంబ్యారేజీల్లో నీటి నిలువ క్షేమం కాదనిఎన్‌డిఎస్ఎ చెప్పింది
- ఏరియల్ సర్వేఅనంతరం సిఎం రేవంత్




వాగులు, వంకలు, చెరువులు ఉ ధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సిఎం సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాలను అంచనా వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు క ట్టడానికి చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. పంటనష్టాన్ని అంచనా వేసినప్పుడు ఫొటోక్యాప్చర్ వీ డియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాల ను భద్రపరచాలని సిఎం సూచించారు. వర్షపాతం నమో దు వివరాలను ఎప్పటికప్పుడు అంచానా వేస్తూ ప్రజలకు ప లు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆయ న సూచించారు. అంతకుముందు ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు హెలికాప్టర్‌లో బేగంపేట విమానాశ్రయం నుంచి ఏరియల్ సర్వే కోసం బయలుదేరి వెళ్లారు. హెలిక్యాప్టర్ నుంచి శ్రీపా ద ఎల్లంపల్లి, గోదావరి నదిని సిఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ల్యాండ్

మిగతా 2లో



## టారిఫ్ వార్ తాత్కాలికమే

- అమెరికాతో సుంకాల సమస్య పరిష్కారానికి కొనసాగుతున్న కృషి
- ప్రభుత్వవర్గాల స్పష్టీకరణ భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాల
- బాదుడు షురూ మూడింట రెండు వంతుల ఉత్పత్తులపై అదనపు భారం
- ఇండియాతో అమెరికాకు భారీ వాణిజ్య లోటు ఉందన్న అమెరికా ఆర్థిక
- మంత్రి బెస్సెంట్ రష్యా చమురు దిగుమతి ఆపితేనే సుంకాలు తగ్గిస్తాం
- ట్రంప్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ స్పష్టీకరణ ఉక్రెయిన్ సంఘర్షణ

న్యూఢిల్లీ : భారతీయ ఉత్పత్తులపై అమెరికా అదనంగా విధించిన 25 శాతం సుంకం ఆగస్టు 27 నుంచి అమలులోకి వస్తున్నది. ఈ మేరకు అమెరి కా ఓ ముసాయిదా నోటీసు జారీ చేసింది. దీని ప్రభావం భారతదేశం అమెరికాకు చేసే 48 బిలియన్ అమెరికా డాలర్ల ఎగుమతులపై పడుతుం ది. అమెరికా మార్కెట్ లో ప్రవేశించే భారతీయ వస్తువులపై సుంకం మొత్తం మీద ఇప్పుడు 50 శాతంగా ఉంటుంది. రష్యా నుంచి చమురు, సై నిక పరికరాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా అమెరికా ఆగస్టు 7న భారతీయ ఉత్పత్తుల పై 25 శాతం సుంకాన్ని విధించింది. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం సుంకాలను విధిస్తున్న ట్లు ప్రకటించింది. పెంచిన సుంకాలు 2025 ఆగస్టు 27 మధ్యాహ్నం 12.01 గంటల నుంచి అమలులోకి

మిగతా 2లో

## ఉత్తర తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు ఉత్తర తెలంగాణను ముంచెత్తు తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శుక్రవారం అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉ త్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వీటిలో నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు ఉన్నాయి,. ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్, మెదక్, వికారా బాద్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది.ఈ ఐదు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడించింది. హైదరాబాద్, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

మిగతా 2లో

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క



కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ (సీతక్క) పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించా లన్నారు. లోతట్టు

మిగతా 2లో



2లో

## సిఎస్ పదవీకాలం 7 నెలలు పొడిగింపు

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అడ్లూరి



2



2

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం?

## స్టూడెంట్ వీసా ఇక నాలుగు సంవత్సరాలే



2

# ముప్పు తొలగలేదు.. అప్రమత్తంగా ఉండండి



అయ్యా రు. అక్కడ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం, అక్కడి పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ విషయంలో సాంకేతిక కమిటీ సూచన ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీ చర్చించి ముదుకెళ్తామని తెలియజేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను ఒకే రకంగా కట్టారని ఈ మూడు బ్యారేజీల్లో నీటి నిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్‌ఏ చెప్పిందన్నారు. నీరు నిల్వ చేశాక మొ త్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ ఆం దోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజె క్టు మనకు ప్రాణవాయువు అన్నారు. గోదావరి జలాల విషయంలో మనకు ఎల్లంపల్లి చాలా కీలకమని ఆయన చెప్పారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే దశాబ్దాలుగా ఎల్లంపల్లి నిలబడిందని, చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించారని ఆయన చెప్పారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య తేడా ఉందన్నా రు.మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, మేడిగడ్డ రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయవచ్చు కదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇస్తూ అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతిముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యం తో నిర్మించారన్నారు.మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలని సిఎం రేవంత్ సూచించారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందన్నా రు. తాము 80 వేల పుస్తకాలు చదవలేదని, 80 వేల పుస్తకాలు చదివిన మేధావి సలహా అడుతున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వరద నియంత్రణపై అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. అనంతరం వాతావరణం అనుకూలించకపోవడంతో కామారెడ్డిలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండ్ కాలేకపోయింది. దీంతో సిఎం మెదక్ పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌కు హెలికాప్టర్ ల్యాండ్ ద్వారా చేరుకున్నారు. ముందుగా పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లో సిఎం రేవంత్ గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ రాహుల్ ఎస్పీ డివి శ్రీనివాసరావులు సిఎంకు స్వాతగం పలికారు. అనంతరం వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటపాట సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎంపి రఘునందన్ రావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో అధికారులకు సిఎం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో జరిగిన నష్టం గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సిఎంకు వివరించారు. వరదలకు జిల్లాలో ఇద్దరు మృతి చెందడంపై సిఎం విచారం వ్యక్తం చేశారు. వారికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు.

జిల్లాలో యూరియా కొరత విషయంలో బఫర్ స్టాక్ డిస్‌ప్లే చేస్తూ ఉన్నామని రైతులు రాబోయే పంటల కోసం ఇప్పటి నుంచే యూరియాను కొనుగోళ్లు చేయడం వల్ల కొరత ఏర్పడిందని అధికారులు సిఎం రేవంత్‌తో పేర్కొన్నారు. యూరియాపై రైతులకు అవగాహన పెంపొందించాలని సిఎం రేవంత్ సూచించారు. మెదక్ పట్టణం పిల్లికొట్టాల్‌లో నీట మునిగిన సబ్ స్టేషన్ కు బదులు మరో కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి రఘునందన్‌రావు విజ్ఞప్తిచేశారు. మెదక్ నుంచి కామారెడ్డి వెళ్లే రహదారిని నాలుగులేన్‌లుగా మార్చాలని, బుధవారం నీట మునిగిన రామాయంపేట హాస్టల్ భవనాన్ని మరోచోట నిర్మించాలని సిఎంకు ఎంపి రఘునందన్ విన్నవించారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. విపత్తు నిధులను కేంద్రం నుంచి తీసుకురావాలని ఎంపి రఘునందన్‌కు సిఎం రేవంత్ సూచించారు. అధికారులతో సమీక్ష అనంతరం ఫ్లడ్ ఎఫెక్టడ్ ఫొటో ఎగ్జిబిషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి తిలకించారు. తిరిగి సాయంత్రం 6.20 నిమిషాలకు తిరిగి హైదరాబాద్‌కు పయణమయ్యారు.

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు, సహాయక చర్యలపై సిఎం రేవంత్ రెడ్డి బుధవారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వర్షాలు, వరదలు, ప్రస్తుతం అందుతున్న సహాయక చర్యల గురించి అధికారులను సిఎం అడిగి తెలుసుకున్నారు.

వరద ప్రభావిత జిల్లాల్లోని అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు తక్షణం చేపట్టాల్సిన సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులొచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలను, అధికారులను సర్వసన్నద్ధంగా ఉండాలని, వెంటవెంటనే అవసరమైన సహాయక చర్యలను చేపట్టాలని చెప్పారు. పరిస్థితులకు అనుగుణంగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సిఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో మంగళవారం రా త్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జి ల్లాలు అతలాకుతలం అయ్యాయి. ఈ రెండు జిల్లాల్లో కురుస్తున్న ఎడతెరిపిలేని వానల వల్ల వాగులు, వంకలు ఉప్పొం గి ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాలు వరదలో మునిగిపోగా కామారెడ్డిలో రైలు పట్టాలు సైతం వరదలో కొట్టుకుపోయాయి. ఈ క్రమంలో కామారెడ్డి, మెదక్ జిల్లాల పరిస్థితి గురించి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. రెండు జిల్లాల పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది.రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సహాయక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 1,071 మందిని రెస్క్యూ బృందాలు సురక్షితంగా కాపాడినట్లు ప్రభుత్వం పేర్కొంది. అలాగే, వరద ప్రభావిత ప్రాంతాల్లో 1,000 మందికి ఆహార పదార్థాలు అందజేసినట్లు తెలిపింది. ఈ సహాయక చర్యల్లో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్), స్థానిక పోలీసు బృందాలు పాల్గొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. అలాగే కొన్నిచోట్ల వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ల సహాయంతో ఆహార పదార్థాలు అందజేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. కామారెడ్డి, మెదక్, ఖమ్మం వంటి తీవ్ర వరద ప్రభావిత జిల్లాల్లో ఈ రెస్క్యూ ఆపరేషన్లు జరిగాయని ప్రభుత్వం పేర్కొంది.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏరియల్ మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లా లోని గోలి వాడ పంప్ హౌస్ వద్ద ఉన్న హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం అంతర్గాం లోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి, టి పి సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద, ప్రస్తుతం ఉన్న నీటి నిలువ, దిగువకు వదులుతున్న వరద మొదలగు వివరాలను ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందిగా ఉండాలని,

వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటి నిల్వ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సీఎం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.వరద పెరిగే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్ లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని సీఎం తెలిపారు. నిపుణులు, ఇంజనీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ , అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మత్తు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వెంట ఇరిగేషన్ సి.ఈ. సుధాకర్ రెడ్డి, ఎస్.ఈ. శ్రీనివాస్ గుప్తా, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, ఆర్డీవో గంగయ్య, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టారిఫ్ వార్ తాత్కాలికమే

వస్తాయని అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ పేర్కొంది. అధిక సుంకాన్ని చెల్లించాల్సిన ఉత్పత్తుల్లో వస్త్రాలు, దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యలు, తో లు ఉత్పత్తులు, పాదరక్షలు, జంతు ఉత్పత్తులు, రసాయనాలు, విద్యుత్, యంత్రాలు ఉన్నాయి.ఫార్మా, ఇంధన ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులకు ఈ అదనపు సుంకం వర్తించదు. భారతదేశంతో పాటు బ్రెజిల్ పై అమెరికా 50 శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతయ్యే దాదాపు 48.2 బిలియన్ డాలర్ల అదనపు సుంకాలు చెల్లించాల్సివస్తుందని వాణిజ్య మంత్రిత్వశాఖ పేర్కొంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగించేలా వత్తిడి తెచ్చేందుకే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ భారతదేశంపై ఆంక్షలు విధించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ నెలారంభంలో పేర్కొన్నారు. కాగా, రష్యా చమురును తిరిగి అమ్మడం ద్వారా భారతదేశం ఆర్థికంగా లాభపడిందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఆరోపించారు. అమెరికా చర్యను ఆగస్టు 6నే భారతదేశం గర్హించింది. అది అన్యాయం, అసమంజసం అని పేర్కొంది. కొత్త లెవీ తర్వాత తక్కువ సుంకాల కారణంగా భారతదేశ పోటీదారులు మయన్మార్, థాయిలాండ్, కంబోడియా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, చైనా, శ్రీలంక మలేషియా, ఫిలిప్పైన్స్,వియత్నాం అమెరికా మార్కెట్ లో మెరుగైన స్థానంలో ఉంటారు. 2021-22 తర్వాత అమెరికా భారతదేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచింది. 2024-15లో ద్వైపాక్షిక వాణిజ్యం 131.8 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా డేటా ప్రకారం భారతదేశ ఎగుమతులు 91.2 బిలియన్ అమెరికా డాలర్లు, 50శాతం సుంకం వల్ల తీవ్రంగా ప్రభావం పడేది వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, రొయ్యల ఎగుమతుల పైనే. అమెరికా భారీ సుంకాల కారణంగా భారతీయ పరిశ్రమలకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. అమెరికా %-% భారత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై స్పష్టత వచ్చేవరకు కంపెనీలు సిబ్బందిని తగ్గించుకుని, ఉత్పత్తిని నిలిపివేయవలసి ఉంటుందని తోలు, పాదరక్షల పరిశ్రమ అధికారి ఒకరు తెలిపారు.

వాషింగ్టన్ :భారతదేశం రష్యా నుంచి చమురు వాణిజ్యాన్ని నిలిపివేయని పక్షంలో భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ట్రంప్ వైఖరిలో మార్పు ఉండబోదని ప్రెసిడెంట్ ఉన్నత స్థాయి ఆర్థిక సలహాదారు హెచ్చరించారు. యుఎస్ నేషనల్ ఎకనమిక్ కౌన్సిల్ డైరెక్టర్ కెవిన్ హాసెట్ ఈ హెచ్చరిక చేశారు.భారత- అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సంక్లిష్టదశలో ఉన్నాయన్నారు. భారతదేశం తన మార్కెట్‌లో అమెరికా ఉత్పత్తులను అవకాశం ఇచ్చే విషయంలో మొండి వైఖరి ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపించారు. భారతదేశం వైఖరిలో మార్పు ఉండని పక్షంలో ట్రంప్ వెనక్కి తగ్గుతారని తాను భావించడం లేదని కెవిన్ హాసెట్ పేర్కొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అడ్లూరి

జగిత్యాల ప్రతినిధి: జగిత్యాల జిల్లాలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండలం నేరెళ్ల, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండలం రామోజీపేట బ్రిడ్జి, ఇటిక్యాలలో లోలెవెల్ బ్రిడ్జిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యల పై మంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుండి 39 గేట్ల ద్వారా నీటిని గోదావరి నదిలోకి వదిలారని పేర్కొన్నారు.కడెం ప్రాజెక్టు నుండి 6 గేట్ల ద్వారా గోదావరి నదిలోకి నీటిని వదిలారని, గోదావరి నదిలోకి భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతట్టు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరిలోకి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు.. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను సూచించడం జరిగిందని, ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, పోలీసులు అందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా అధికారులను తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో తహసీల్దారులు, పోలీస్ సిబ్బంది సిఐఎస్ఐ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటి నుంచి రేషన్ షాప్‌ల బంద్

%రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ సప్లై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డీ రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31న తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

# ఉత్తర తెలంగాణను ముంచెత్తిన భారీ వర్షాలు

పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.వాతావరణ కేంద్రం అంచనాలకు అనుగుణం గా తెలంగాణలో అతి భారీ వర్షాలు పడుతున్నాయి. 27 బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి 28వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు రికార్డయిన అత్యధిక వర్షపాతం వివరాలను వాతావరణ కేంద్రం తాజాగా విడుదల చేసింది. కామారెడ్డి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదైంది. రాజంపేట మండలం అర్గొండలో 43 సెంటిమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని అక్కాపూర్‌లో 32 సెం.మీ, మెదక్ జిల్లా హవేలీఘనపూర్‌లోని సర్దానలో 30 సెంమీ, కామారెడ్డి టౌన్ ఐడీఓసీ వద్ద 28 సెం.మీ, నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్‌లో 27 సెం.మీ, కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో 27 సెం.మీ మేర వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా హవేలీఘనపూర్‌లోని నాగపూర్‌లో 27 సెం.మీ, కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో 27 సెం.మీ, కామారెడ్డి పాత రాజంపేటలో 24 సెం.మీ, నిర్మల్ జిల్లా విశ్వనాథపేటలో 24 సెం.మీ, నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్ మండలంలోని ముజిగిలో 23 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 22 సెం.మీ మేర వర్షం కురిసింది.

కామారెడ్డి జిల్లా లింగం పేటలో 22 సెం.మీ, మెదక్ జిల్లా రామాయంపేటలో 20 సెం.మీ, మెదక్ ఆర్‌డీఓ కార్యాలయం వద్ద 20 సెం.మీ, కామారెడ్డి జిల్లా దోమకొండలో 20 సెం.మీ, మెదక్ జిల్లా రాజ్‌పల్లిలో 19 సెం.మీ కామారెడ్డి జిల్లా మాచారెడ్డిలోని లాచాపేట్‌లో 19 సెం.మీ, కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌లో 18 సెం.మీ కురిసింది. సిద్దిపేట జిల్లా కొండపాకలో 18 సెం.మీ, కామారెడ్డి జిల్లా పల్వంచలోని ఏలుపుగొండలో 18 సెం.మీ, సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని కొడకండ్లలో 17 సెం.మీ, కుమరం భీమ్ జిల్లా రెబ్బెనలో 17 సెం.మీ, కామారెడ్డి జిల్లా రామారెడ్డిలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా సారం గాపూర్‌లోని జామ్‌లో 17 సెం.మీ వర్షం పడింది. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో 17 సెం.మీ, సిద్దిపేట జిల్లా కొముర్‌వెల్లిలో 17 సెం.మీ, కామారెడ్డి జిల్లా నిజాంసాగర్‌లోని హసన్‌పల్లిలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని పక్‌పట్లలో 17 సెం.మీ, నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలో 170.0 మిల్లీ మీటర్ల మేర వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క

ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, విపత్కర క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని,ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వము, అధికారులు అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికారుల యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టుగా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కర పరిస్థితిని తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## సిఎస్ పదవీకాలం 7 నెలలు పొడిగింపు

హైదరాబాద్ : తెలంగాణ సిఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31న రామకృష్ణా రావు పదవీ విరమణ చేయాల్సి ఉండగా ఆయన సర్వీసు పొడిగించాలని డిఓపిటిని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో మరో 7 నెలలు సర్వీసు పొడి గిస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. మార్చి వరకు రామకృష్ణారావు తెలంగాణ సిఎస్‌గా కొనసాగనున్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిఆర్ఎస్ దూరం?

హైదరాబాద్: ఉప రా ష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉం డాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు స మాచారం. వచ్చే నెల 9న జరుగను న్న ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్‌డిఎ అ భ్య ర్థి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓ టు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్టీ అధిష్టానం నిర్ణయించినట్లు తెలి సింది. ఈ విషయంపై అధికారిక ప్రక టన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రా ష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. ఆ యితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇ ప్పు డు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయం లో బిఆర్ఎస్ వ్యూహం ఏంటి అనే విష యం ప్రస్తుతం చర్చనీయాంశంగా మా రింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభ య సభల సభ్యులే ఓటర్లు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి పద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థ సార థి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డి ఎంపీలు గా కొనసాగుతున్నారు.వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 20 22లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలల్లో ఎన్‌డిఎ కూటమి తరపున ద్రౌపది ము ర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరి తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరుగుతాయనే ప్రచా రం ఇటీవల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షా ల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇ స్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశా రన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కార ణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణ యానికి వచ్చినట్లు సమాచారం.

## స్టూడెంట్ వీసా ఇక నాలుగు సంవత్సరాలే

%ట్రంప్ అధికార యంత్రాంగం వీసా గడువు కుదింపును తీవ్రతరం చేసింది. విదేశీ విద్యార్థులు, మీడియా సిబ్బంది వీసా కాల పరిమితిని మరింతగా తగ్గించేందుకు రంగం సిద్ధం అయింది. ఇకపై విదేశీ విద్యార్థులు నాలుగు సంవత్సరాలు మించి అమెరికాలో ఉండరాదు. అదే విధంగా సాంస్కృతిక ప్రతినిధు వీసాలకు కూడా గడువు తగ్గుతుంది. ఈ తరహా వీసాదార్లు అమెరికాలో ఇంతకు ముందటితో పోలిస్తే తక్కువ సమయం ఉ ండాల్సి వస్తుంది.ఈ రెండు రకాల వీసాల గడువు కుదింపు నిర్ణయం ఖరారు అయిందని వీసా , ఇమిగ్రేషన్ వ్యవహారాల హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డిహెచ్ఎస్) పత్రికా ప్రకటన వెలువరించింది. ఇకపై స్టూడెంట్ వీసాదార్లు, మీడియా వారు పరిమిత సమయం వరకూ అమెరికాలో ఉండటానికి వీలుంటుందని అధికారిక ప్రకటనతో స్పష్టం అయింది. 1978 నుంచి ఎఫ్1 వీసా హోల్డర్లు అయిన విదేశీ విద్యార్థులు అమెరికాలో అనిర్దేశిత సమయం వరకూ ఉండే వీలుంది. దీనిని డ్యూరేషన్ ఆఫ్ స్టే అని వ్యవహరిస్తారు.ఈ హోదాతో ఉండే వారు ఇతర వీసాల మాదిరిగా కాకుండా , ఎంతకాలం అయినా ఎటువంటి తనిఖీలు ఇతరత్రా పరిశీలనలు లేకుండా అమెరికాలో ఉండవచ్చునని అధికారిక ప్రకటనలో తెలిపారు. ఇతరత్రా వీసాలు పొందిన విద్యార్థులు, మీడియా సిబ్బంది , అమెరికా జీవార్యతను అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినంత కాలం తిష్టవేసుకుని ఉంటున్నట్లు తాము గుర్తించామని, దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఇప్పుడు నిబంధనలలో మార్పులు తలపెట్టినట్లు వివరించారు. దీని వల్ల తలెత్తే భద్రతాపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఇతర రకాల వీసాదార్లపై చెక్‌పెట్టినట్లు అధికారులు తెలిపారు. వీరి వైఖరి వల్ల అమెరికాలో పన్నుల చెల్లింపుదార్ల డాలర్లకు, అమెరికా పౌరులకు నష్టం వాటిల్లుతోందని , దీనిని గుర్తించి, సరైన విధంగా నియంత్రించేందుకు నిబంధనలను మార్చినట్లు తెలిపారు. ఇక విదేశీ మీడియా వారు ఇకపై 240 రోజుల వరకూ అమెరికాలో ఉండటానికి వీల్లేదవుతుంది. ఆంక్షల నేపథ్యంలో చైనా మీడియా ప్రతినిధులకు గడువులను మరింత

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విఘ్నేషుడికి విశేష పూజలు





సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మాజీ నగర్ నగర్ మెయిన్ రోడ్డులో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద బుధవారం గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పార్వతి తనయుడు గణపయ్యను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు, నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, నాయి బ్రాహ్మణ మహిళా సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.. లేదా.. ఒక్కసారి ఈ వార్త చదివితే తెలిసిద్ది.. అయ్యో.. ఇంట్లో నేలపై వెళ్తున్న పురుగుని పట్టి నోట్లో వేసుకున్న ఏడాది చిన్నారి.. చివరికి



సత్యమేవ జయతే – తమిళనాడుతమిళనాడు : తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం తామరైపాక్కం శక్తి నగర్‌కి చెందిన గత పదేళ్లుగా ఓ అద్దె ఇంట్లో కార్తిక్ అనే రైతు కూలీ నివాసం ఉంటున్నాడు. ఆయన కుమార్తె గుగశ్రీ (1) సోమవారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటూ నేలపై పాక్కుంటూ వెళ్తున్న పురుగుని మింగేసింది. అది గొంతులో చిక్కుకోవడంతో ఊపిరాడక చిన్నారి గుక్కపట్టి ఏడవ సాగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని తమరైపాక్కం ప్రాంతంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరువళ్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందింది. కళ్లముందే పసికందు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. బిడ్డ మరణానికి కారణం తెలియక, గొంతులో ఇరుక్కుపోయిన తినుబండారం ముక్క తినడం వల్లే ఊపిరాడక చనిపోయి ఉండవచ్చని తల్లిదండ్రులు తొలుత భావించారు. కానీ పోస్టుమార్టంలో అసలు సంగతి బయటపడింది.

## కామారెడ్డి జిల్లాలో వరద బీభత్సం.. గ్రామాలకు గ్రామాలే ఖాళీ!

**- కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలతో వరద ఉధృతి**

**- నీట మునిగిన పలు గ్రామాలు.. ఇళ్లు ఖాళీ చేస్తున్న ప్రజలు**

**- నిజాంసాగర్, కౌలాస్ నాలా గేట్లు ఎత్తడంతో మంజీరాకు పోటెత్తిన వరద**

**- వందలాది కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

**- గుళ్లు, బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్న బాధితులు**



సత్యమేవ జయతే – కామారెడ్డి కామారెడ్డి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణలోని కామారెడ్డి జిల్లా విలవిల్లాడుతోంది. జిల్లాలోని ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు.

డోంగ్లి మండలంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సిర్పూర్, పెద్దటాక్లి, హాసన్ టాక్లి గ్రామాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. దీంతో సిర్పూర్‌లో 246, పెద్దటాక్లిలో 190, హాసన్ టాక్లిలో 120 కుటుంబాలు తమ నివాసాలను ఖాళీ చేశాయి. కొందరు సమీపంలోని బంధువుల ఇళ్లకు వెళ్లగా, మరికొందరు డోంగ్లి మండల కేంద్రానికి చేరుకున్నారు. చిన్నారులు, వృద్ధులతో సహా పలువురు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు, పిట్లం మండలం కుర్తి గ్రామం బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది.

ఈ వరద ప్రభావిత ప్రాంతాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పర్యటించారు. ఆలయాల్లో తలదాచుకుంటున్న బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి కొనసాగుతుండటంతో ముంపు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కేటీఆర్ టెలికాన్ఫరెన్స్..!!

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



ఈ సందర్భంగా కేటీఆర్.. ఓటర్ జాబితాలో బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఓటర్ జాబితా ముసాయిదాను గ్రామస్థాయిలోనే పరిశీలించి అభ్యంతరాలను అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని సూచించారు. ఓటర్ జాబితాలో అక్రమాలు,అవకతవకలు జరిగితే కమిటీ దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇందుకోసం ఎమ్మెల్సీలు ఎల్.రమణ, డా.దాసోజు శ్రవణ్, లీగల్ సెల్ ఇంఛార్జ్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ తెలిపారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు : జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

**- అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**- జిల్లా కేంద్రంతో పాటు అనంతారం వాగు,ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించిన జిల్లా ఎస్పీ**

**- స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్**



సత్యమేవ జయతే – జగిత్యాల

జగిత్యాల : జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు అన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అన%శీ%తారం వద్ద గల వాగును, ధర్మపురి గోదావరి ప్రాంతాన్ని, రాయపట్నం బ్రిడ్జిని సందర్శించారు. ఈ సందర్భంగా నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృశ్య నీటి ప్రవాహం ఉ దృతంగా ఉంటుంది కావున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహాని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా చైతన్య పర్చాలని సూచించారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ సభా సమరం ముహూర్తం రెడీ..!

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం పెట్టారు. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ మేరకు తాజాగా స్పీకర్ ప్రసాదరావు నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఈ సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏయే అంశాలను చర్చించాలనే విషయంపై సమావేశాలు ప్రారంభమైన రెండో రోజు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. దీనికి అన్ని పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టు వెల్లడించారు.

– సమరం ఖాయం!

వర్షాకాల సమావేశాల విషయానికి వస్తే అధికార పక్షం, విపక్షం బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తప్పదని స్పష్టంగా కనిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై పినాకి చంద్రఘోష్ ఇచ్చిన నివేదికను సభలో ప్రవేశపెట్టి దీనిపై చర్చించి మాజీ సీఎం కేసీఆర్ పాలన బాగోతాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారు. దీనిపై ఖచ్చితంగా బీఆర్ఎస్ అడ్డుతగలడంతోపాటు ఇటీవలి పరిణామాలను కూడా ప్రస్తావించనుంది. దీంతో సభ వాడివేడి చర్చలకు వేదిక కానుంది.



ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ సారైనా సభకు వస్తారా, రారా అనే అంశంపై ఆసక్తి నెలకొంది. గతంలో ఒక్కసారి మాత్రమే ఆయన సభకు వచ్చారు. అది కూడా బడ్జెట్ సమావేశాల సమయంలో ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఆ తర్వాత ఈ 20 నెలల కాలంలో ఒక్కసారి కూడా సభకు రాలేదు. అనేకసార్లు సీఎం రేవంత్ రెడ్డి సహా స్పీకర్ ప్రసాదరావులు వ్యక్తిగతంగా కూడా కేసీఆర్ రావాలని విన్నవించారు. అంతేకాక బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు సవాళ్లు విసిరారు. ఈ నేపథ్యంలో ఈ దఫా కేసీఆర్ వస్తారా, రారా అనేది చూడాలి.

మరోవైపు బీఆర్ఎస్ కూడా తమ పార్టీ తరఫున విజయం సాధించి కాంగ్రెస్‌లో చేరిపోయిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలన్న పట్టుదలతో ఉంది. దీనిపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా స్పీకర్‌కు గడువు విధించింది. ఈ క్రమంలో ఆయన ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ పరిణామాల క్రమంలో మరోసారి ఈ విషయాన్ని బీఆర్ఎస్ సభలో లేవనెత్తడం ఖాయమని తెలుస్తోంది.

తద్వారా ఇరుపక్షాల మధ్య వాడివేడి మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉంది. అదేవిధంగా హైడ్రా, హైదరాబాద్‌లో జరుగుతున్న హత్యలు, దొంగతనాలు వంటి అంశాలు కూడా బీఆర్ఎస్‌కు ఆయుధాలుగా మారనున్నాయి.

# అదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు!

**- పలుచోట్ల వరదకు కొట్టుకుపోయిన రోడ్లు**

సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోని కుంటాల మండల పరిధిలోని కల్లూర్%-%కుంటాల రహదారి మార్గం ప్రమాదకరంగా మారింది. బుధవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలతో రహదారి మార్గంలోని అందకూర్ అలుగు ఉధృతంగా ప్రవహించడం మూలంగా అక్కడి ప్రాంతంలోని రోడ్డు భారీ పరిమాణంతో కోతకు గురైంది. రోడ్డుకు ఒక వైపు అధిక భాగం కోతకు గురికావడం మూలంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది, అదిలాబాద్ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్లే వాహనదారులకు నిర్మల్ పోలీసులు పలు సూచనలు చేశారు. ఆదిలాబాద్ నుంచి కామా రెడ్డి,మీదుగా హైదరాబాద్ వెళ్లే



వాహనదారులు నిర్మల్ సమీపంలోని కొండాపూర్ బ్రిడ్జి నుంచి ఎడమ వైపునకు తిరిగి యూటర్న్ తీసుకుని వెళ్లాలని సూచించారు. కొండాపూర్ నుంచి మామడ ఖానాపూర్ మెట్,జగిత్యాల, కరీంనగర్, మీదుగా హైదరాబాద్ వెళ్ళవలసి ఉంటుందని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు.

వర్షం పరిస్థితి ఇలాగే కొనసాగితే కల్లూర్%-% కుంటాల రోడ్డు మార్గంలో పూర్తి స్థాయిలో రవాణాకు ఆటంకం కలిగే పరిస్థితులు న్నాయి. అంతే కాకుండా ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచే పరిస్థితులు నెలకొని ఉన్నాయి,భారీ వర్షం కురవడంతో వెంకూర్ లోవెల్ వంతెన సైతం ఉధృతంగా ప్రవహిస్తుంది అదేవిధంగా పంటలు నీట మునిగిపోయాయి. సోయా పత్తి, వరి,పంటలు నీట మునిగిపోవడంతో నెలకొరిగి పోయాయి భారీ వర్షానికి పంటలు దెబ్బతినడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు.

## వికారాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్స్ వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన వికారాబాద్ జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, ప్రత్యేక పూజాలు నిర్వహించారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం ఆరోగ్యంతో సుఖంగా జీవించాలనే మనస్ఫూర్తి ఆకాంక్షించారు

జిల్లా శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని, పోలీస్ శాఖ నిరంతరం ప్రజల సేవకు సిద్ధంగా ఉందని" పేర్కొన్నారు. అలాగే ప్రజలందరూ వినాయక నవరాత్రులను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్ వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఏఓ జోతిర్మణి , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## నవాబుపేట్ మండల కేంద్రం లో ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం... వి హెచ్ పి ఎస్..

**వికలాంగుల పెన్షన్ 6వేలకి పెంచాలి...**

**సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్, వికలాంగులకు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభను విజయవంతం చేద్దాం.**

**ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ...**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..గురువారం నవాబుపేట్ మండల కేంద్రంలోనీ మహనీయుల విగ్రహాల వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి వికలాంగుల ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం వారు సమస్యల కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ గారి ఆధ్వర్యంలో 2007 ఆగస్ట్ 28న ప్రారంబించరు వారి పెన్షన్లు పెంపు కోసం వికలాంగుల హక్కుల కోసం అనేక పోరాటాలు తెలుగు నేల మీద జరిపి అనేక విజయాలు సాధించాయి అన్నారు..

భవిష్యత్తులో వికలాంగుల సమస్యల, వారి హక్కుల కోసం, పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి నాయకత్వంలో వారికీ ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు 6వేలు పెన్షన్, వృద్ధులకు వితంతువులకు 4వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20నెలలు గడుస్తున్నా ఇంకా పెంచలేదని అన్నారు వారి పెన్షన్లు వెంటనే పెంచాలనీ డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ (పరేడ్ గ్రౌండ్)

వికలాంగుల మహా గర్జన సభను నిర్వహించినున్నారని తెలిపారు ఈ సభకు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం నుంచి అధిక సంఖ్యలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారుల భారీ ఎత్తున తరలించండి అని పిలుపునిచ్చారు..

ఈ ,కార్యక్రమంలో గోపాల్ జాకిర్ మోదీన్ శ్రీనివాస్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు....

## భారీ వర్షానికి కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గోవిందరాజు పల్లి గ్రామానికి చెందిన మోదుగుల శ్రీశైలం చెందిన రేకుల ఇల్లు భారీ వర్షాలు కురుస్తుండడంతో ఒక్కసారిగా కూలిపోవడం జరిగిందని ఉన్నారు. వర్షాల కారణంగా పగలు కూలడంతో ఎవరికి ఏ ప్రమాదం జరగలేదని బాధితుడు అన్నారు. అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు ఆర్థిక సాయం వచ్చే విధంగా చూడాలని అన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై కలెక్టరేట్ దిబ్బంధం

**కాంట్రాక్ట్ కార్మికులు పని భారం తగ్గించాలి**

**పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి**

**కార్మికులకు వేధిస్తున్న పరిశ్రమ యాజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్**



సత్యమేవ జయతే/హత్నూరకాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై కలెక్టరేట్ దిబ్బంధం జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులు పని భారం తగ్గించాలి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి కార్మికులను వేధిస్తున్న పరిశ్రమ యాజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంగారెడ్డి జిల్లా హత్నూరలో సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి, సాయిలు హాజరై మాట్లాడుతూ ఆగస్టు 16 నుండి సర్వేలు నిర్వహించమని అనేక పరిశ్రమల్లో కనీస వేతనాలు, ఈఎస్ఐపీఎఫ్ బోనస్ ఓటి వీడిఏ వంటి చట్ట పరమైన సౌకర్యాలు అమలు కావడం లేదని అన్నారు కాంటాక్ట్ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ యాజమాన్యాలు శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని అన్నారు.. చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించవలసిన కార్మిక శాఖ నిర్లక్ష్యం వహిస్తూ పరిశ్రమ యజమానులకు తొత్తుగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్మిక శాఖ పూర్తిగా యజమానుల శాఖ మారిందని అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు పోరాటాల తప్ప మరో మార్గం లేదని అన్నారు. హత్నూర ప్రాంతంలో వివిధ పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. దసరా పండగ లోపు బోనస్ ఇవ్వాలి అని అన్నారు. 20 ఏళ్ల పైగా పనిచేసిన పర్మనెంట్ చేయడం లేదని ఎక్కడైనా అడిగితే కార్మికులను తొలగిస్తున్నారని అన్నారు. అనేక పరిశ్రమల్లో క్యాంటీన్ ట్రాన్స్పోర్ట్ యూనిఫామ్ గుర్తింపు కార్డులు పేస్లిప్పులు వంట సౌకర్యాలు కాంట్రాక్ట్ కార్మికులకు అమలు కావడం లేదని అన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయని యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆగస్టు 29న జరిగే కలెక్టరేట్ దిగ్బంధాని కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు, మంగా, నాయకులు వీరేశం, మహేష్, శేఖర్,బాలరాజు,శివ కుమార్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతను తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం: మెతుకు ఆనంద్...

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం వికారాబాద్ పట్టణంలోని పి ఏ సి ఎస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి వానలో తడుస్తూ బారులు తీరిన రైతులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడు తూ లైన్లో వేచి ఉన్న రైతులతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న ఇబ్బందులు కనుక్కున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి గాను రైతులతో పాటు క్యూ లైన్ లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలా ఎరువుల కోసం సరఫరా కేంద్రాల ముందు బారులు తీరాల్సి వస్తుందని అనుకోలేదని, %ఖజ=% ముందే చెప్పిన గ్రహించలేకపోయామని రైతులు ఆయనతో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి రైతులకు పండుగలు లేవు పైగా కుటుంబాన్ని, పొలం పనులను వదిలేసి ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం వరకు యూరియా కోసం లైన్లో వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది. తిండి తిప్పలు మాని ఎంతో ఇబ్బంది పడుతూ లైన్లో వేచి ఉన్న సరే ఎరువులు దొరుకుతాయని నమ్మకం లేదు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ కేంద్రం నుండి అందాల్సిన వాటా అందకపోవడం వల్లే యూరియా కొరత వస్తుందని చెప్తున్నారు, మరోవైపు ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో అసలు యూరియా కొరతే లేదని చెప్తున్నారు.

ఎవరిది నిజం..? ఎవరిది అబద్ధం..?

కెసిఆర్ గారి పాలనలో గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా ఈ పరిస్థితి చూసామా..?

ఇది కృత్రిమ ఎరువుల కొరత అని కాంగ్రెస్ పార్టీ నాయకులె చెప్తున్నారు. ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నది ఎవరు..? వారిని గుర్తించారా..? లేక ఇప్పటికి గుర్తించలేకపోయారా..?, ఒకవేళ గుర్తిస్తే ఎందుకని వారికి చట్టపరంగా శిక్ష విధించడం లేదు..? తప్పు ఎక్కడ జరుగుతుంది..అన్నారు.

గౌరవ సీఎం గారి జిల్లా, గౌరవ స్పీకర్ గారి నియోజకవర్గం మరియు వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరిస్థితి ఈ విధంగా ఉ ఒడడం సిగ్గుచేటు.

గౌరవ సీఎం గారు, గౌరవ స్పీకర్ గారు దీనిపై సమీక్ష నిర్వహించి, రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులను అందేలా చూడండి.

అయ్యా సీఎం రాష్ట్రంలో ఎక్కడ సమావేశం నిర్వహించిన లేదా మీడియా సమావేశం నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీని, కెసిఆర్ మరియు కే టీ ఆర్ మీద మీ విమర్శలు మాని, రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించడం పైన దృష్టి పెట్టండి..





పట్టా పాస్ బుక్కులు లేని రైతులకు యూరియా అందించడం కుదరదని చెప్తున్న మీరే.. లిరెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకుండా వదిలేశారు. రైతుల పాస్ బుక్కులు బ్యాంకులలో ఉ ండిపోయాయని మరిచారా.. ఇప్పుడు వాటిని తీసుకురమ్మంటే ఎక్కడ నుండి తీసుకొస్తారు.

రైతుబంధు ఊసే లేదు, రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు, సబ్సిడీ పైన అందిస్తామన్న యంత్రాల జాడలేదు.

రైతులకు ఉచితంగా ఎరువులు అందిస్తామన్నారు. ఉచితంగా అందించడం ఎలాగూ చేత కాలేదు కనీసం డబ్బులు ఇస్తామన్నా సరే ఇచ్చే దిక్కులేదు.

రాష్ట్రంలో రైతులు యూరియా కోసం వెళ్తే లాఠీ చార్జి చేయడం అమానుషం.

జనహిత అని పేరు పెట్టుకుని రాత్రుల్లో పాదయాత్రలు చేయడం కాదు – మీకు చేతనైతే ఇలాంటి ప్రదేశాల్లోకి వచ్చి రైతుల సమస్యలు అడిగి చూడండి.లి

సకాలంలో ఎరువులు అందించకుండా ఆలస్యంగా అందిస్తే దానివల్ల ఏం ఉపయోగం ఉండదు, రైతులు సర్వం నష్టపోతారు. యూరియా కొరత ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, అవసరమైతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రధాన ప్రతిపక్షంగా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిచారు.

# యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు అదేశం...



. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని, వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఏడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం, తదితరులు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లాలో గత మూడు నాలుగు రోజుల నుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని కాసాల పెద్ద చెరువు అలుగు పాడడంతో గ్రామ పెద్దలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా మండలంలోని ఎక్కువ ప్రాంతాల నుండి వర్షపు నీరు చెరువు కుంటలు వాగులు వంకలు నిండుకుండలా నిండి అలుగులు పాడడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు యువకులు మంజీర పరివాహక ప్రాంత రైతులు మత్స్యకారులు చేపలకు వెళ్లకూడదని గొర్లు మేకలు పశువుల కాపరులు మేత కోసం వెళ్లకూడదని సూచించారు. ఎస్సై వెంట గ్రామ పెద్దలు రామచంద్రారెడ్డి,బైసాని వెంకటేశం గుప్తా,నరసింహారెడ్డి, మల్లారెడ్డి, పాతూరి నగేష్, చాకలి భాగయ్య,కొట్టంల శ్రీధర్, కోర ప్రభుకృష్ణ, సాకలి అలెగ్జాండర్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన కాలనీలను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ అనురాధ




సత్యమేవ జయతే – సిద్ధిపేటసిద్ధిపేట : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లా కేంద్రంలో నీట మునిగిన పలు కాలనీలను గురువారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి పోలీస్ కమీషనర్ అనురాధ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
కొత్త బస్టాండ్ నుండి మోడ్రన్ బస్టాండ్ మధ్యలో రోడ్ వెంబడి బ్రిడ్జి పైన నీరు చేరిన ప్రాంతాలను పరిశీలించి నీటి ఉధృతి తగ్గేవరకు రాకపోకలు నిలిపివేయాలని పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు.శ్రీనగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని ఒక ప్రవేట్ అపార్ట్మెంట్ పైన నుంచి వీక్షించి నీటమునిగినన కాలని వాసులను సురక్షిత ప్రాంతాలను తరలించడం కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను రప్పించి పునరావాస కేంద్రాల లోకి మళ్లించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కోమటిచెరువు మత్తడి నుండి నీరు ఉదృతంగా వెళ్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్సాన్పల్లి నుండి కోమటి చెరువు నీరు వచ్చే బ్రిడ్జి గుండా కాలువనిండ నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. శ్రీచైతన్య స్కూల్ ముందు భాగం లో ఉన్న కల్వర్టు గుండా నీరు ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ డ్యామేజ్ అయిన ప్రాంతంలో కోతకు గురికాకుండా ఇసుక బస్తాలు వెయ్యాలని అధికారులకు ఆదేశించారు.శ్రీనివాస్ నగర్ కాలనీలో నీట మునిగిన ప్రాంతాన్ని,లోహిత్ సాయి ఆసుపత్రి పైనుండి నర్సాపూర్ చెరువు నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తూ కింద ఉన్న నర్సాపూర్ చెరువు మత్తడి ప్రాంతాన్ని పరిశీలించి నీరు వేగంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వీరు వెంట ఏసిపి రవీందర్, తహసీల్దార్ కిరణ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరా

- అధికారులు అప్రమత్తంగా ఉండండి
- బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించండి
- కలెక్టర్, ఎస్పీ లకు ఫోన్ లో మాట్లాడిన ఎంపి



సత్యమేవ జయతే – నిజామాబాద్ నిజామాబాద్ : జిల్లాలో నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో ఫోన్లో మాట్లాడి, పరిస్థితిని తెలుసుకున్నారు., చాలా గ్రామాలు నీట మునిగిపోయిన విషయాలను ఆయన కలెక్టర్, ఎస్పీ ల దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ, అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి, కనీస సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి, పంట నష్టం పై నివేదిక అందజేసి నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు.మరోవైపు ప్రజలకు కూడా ఎంపీ అర్వింద్ కీలక సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తినందున దిగువ ప్రాంత ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని కోరారు. వినాయక చవితి దృష్ట్యా, మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## సూర్యరశ్మితో ఇంధనం.. శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ!

### - మొక్కల కిరణజన్య సంయోగక్రియ స్ఫూర్తితో పరిశోధన

- మొక్కల కిరణజన్య సంయోగక్రియ స్ఫూర్తితో పరిశోధన
- కాంతి శక్తిని నిల్వ చేసే ప్రత్యేక అణువును సృష్టించిన శాస్త్రవేత్తలు
- ఒకేసారి నాలుగు విద్యుదావేశాలను నిల్వ చేయగల సామర్థ్యం
- తక్కువ కాంతితోనూ పనిచేయడం ఈ ఆవిష్కరణ ప్రత్యేకత
- స్విట్జర్లాండ్‌లోని బాసెల్ యూనివర్సిటీ పరిశోధకుల ఘనత



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మొక్కలు సూర్యరశ్మిని ఉపయోగించి ఆహారాన్ని తయారు చేసుకున్నట్లే.. సౌరశక్తితో నేరుగా ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తే ఎలా ఉంటుంది? ఈ అద్భుతమైన ఆలోచనను నిజం చేసే దిశగా శాస్త్రవేత్తలు ఒక కీలక ముందడుగు వేశారు. స్విట్జర్లాండ్‌లోని బాసెల్ విశ్వవిద్యాలయ పరిశోధకులు మొక్కల కిరణజన్య సంయోగక్రియను స్ఫూర్తిగా తీసుకుని ఒక ప్రత్యేకమైన అణువును (మాలెక్యూల్) సృష్టించారు. సూర్యరశ్మి సాయంతో ఈ అణువు ఒకేసారి నాలుగు విద్యుదావేశాలను (చార్జ్‌లను) నిల్వ చేసుకోగలదు. పర్యావరణ హితమైన సౌర ఇంధనాల తయారీలో ఇది ఒక మైలురాయిగా నిలవనుంది.

పర్యావరణానికి హాని చేయని కర్బన రహిత ఇంధనాల (కార్బన్ న్యూట్రల్ ఫ్యూయల్స్) తయారీ లక్ష్యంగా ఈ పరిశోధన సాగుతోంది. మొక్కలు సూర్యరశ్మి, కార్బన్ డయాక్సైడ్‌ను ఉపయోగించి శక్తిని నిల్వ చేసుకుంటాయి. అదే తరహాలో కృత్రిమ కిరణజన్య సంయోగక్రియ ద్వారా హైడ్రోజన్, మిథనాల్ వంటి సౌర ఇంధనాలను తయారు చేయాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఈ ఇంధనాలను మండించినప్పుడు, వాటి తయారీకి ఎంత కార్బన్ డయాక్సైడ్ ఉపయోగిస్తే, అంతే మొత్తంలో విడుదలవుతుంది. తద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినదు.

ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన ప్రొఫెసర్ ఆలివర్ వెంగర్, ఆయన విద్యార్థి మాథిస్ బ్రాండ్లిన్ బృందం రూపొందించిన ఈ అణువు ఐదు భాగాలతో నిర్మితమైంది. దీనిపై కాంతిని ప్రసరింపజేసినప్పుడు, దశలవారీగా రెండు పాజిటివ్, రెండు నెగెటివ్ ఛార్జ్‌లు ఏర్పడి అణువుకు చెరోవైపు నిల్వ ఉంటాయి. ఈ చార్జ్‌లు చాలాసేపు స్థిరంగా ఉండటం వల్ల, వాటిని రసాయన చర్యలకు ఉపయోగించి నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడగొట్టడం వంటి ప్రక్రియలు చేపట్టవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఈ ఆవిష్కరణలో ముఖ్యమైన పురోగతి ఏమిటంటే.. ఈ అణువు తక్కువ తీవ్రత ఉన్న కాంతితో కూడా పనిచేయగలదు. "గత పరిశోధనలకు చాలా శక్తిమంతమైన లేజర్ కాంతి అవసరమయ్యేది. కానీ మా విధానంలో సాధారణ సూర్యరశ్మికి దగ్గరగా ఉండే తక్కువ కాంతినే ఉపయోగించవచ్చు" అని మాథిస్ బ్రాండ్లిన్ వివరించారు. అంతేకాకుండా, నిల్వ అయిన చార్జ్‌లు తదుపరి రసాయన చర్యలకు సరిపోయేంత సమయం స్థిరంగా ఉంటున్నాయని ఆయన తెలిపారు.

అయితే, ఈ కొత్త అణువుతో పూర్తిస్థాయి కృత్రిమ కిరణజన్య సంయోగక్రియ వ్యవస్థ ఇంకా సిద్ధం కాలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. కానీ, సౌర ఇంధనాల తయారీకి అవసరమైన ఎలక్ట్రాన్ బదిలీ ప్రక్రియలను అర్థం చేసుకోవడంలో ఈ పరిశోధన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత 'నేచర్ కెమిస్ట్రీ' సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్

సత్యమేవ జయతే – కామారెడ్డి

కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

- మంత్రి సీతక్క ఆదేశాలు:
- ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి.
- లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి.
- నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి.



- విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి.
- అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి.
- గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి.
- వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి.
- ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి.
- ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి.
- వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## రైతులను వెంటాడుతున్న యూరియా కొరత..



### వచ్చిన యూరియా సజావుగా పంపిణీ

సత్యమేవ జయతే – కట్టంగూర్ కట్టంగూర్ : రైతన్నలకు యూరియా కొరత వెంటాడుతుంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కట్టంగూర్ పీఏసీఎస్ కు గురువారం ఉదయం 440బస్తాల యూరియా రావడంతో విషయం తెలుసుకున్న రైతులు ఉదయం ఆరు గంటలకే అక్కడికి చేరుకున్నారు. పాసుబుక్లను సీరియల్ పెట్టి 440 బస్తాలకు గానూ 200మంది రైతులు తమ పేరన్లు సీరియల్ ప్రకారం నమోదు చేసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసుల పహారాలో సింగిల్ విండో సిబ్బంది రాంబాబు, సైదులు, యాదగిరి, సైదమ్మలు ఒక్కో రైతుకు భూమి విస్తీర్ణం బట్టి రెండు నుంచి మూడు బస్తాల యూరియాను సజావుగా పంపిణీ చేశారు. శుక్రవారం మరో లారీ లోడు యూరియా వస్తుందని ప్రతి రైతులకు అందజేస్తామని ఏఓ గిరి ప్రసాద్ తెలియజేయడంతో యూరియా దొరకని రైతులు తిరిగి వెళ్లి పోయారు.

సత్యమేవ జయతే



# తెలుగు రాష్ట్రాల్లోభారీ వర్షాలు..!- పలు రైళ్లు రద్దు

సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణలో నిన్నటి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి,ఇవాళ కూడా పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లాలో కుంభవృష్టి వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది,నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేటలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భువనగిరి, ఉమ్మడి కరీంనగర్, వరంగల్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది.

వరదల ప్రభావిత మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల జిల్లాలను ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించనున్నారు. ఆయా జిల్లాల్లో ఇవాళ కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.

ఏపీలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, మన్యం, కోనసీమ, ఉభయ గోదా వరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడులో వర్షాలు కురిసే అవకాశం ఉ ందని చెప్పారు.

కాగా, పులిచింతల ప్రాజెక్టుకు భారీ వరద చేరుతోంది. ఆ ప్రాజెక్టు నుంచి 3.8 లక్షల క్యూసెక్కుల వర ప్రకాశం బ్యారేజీకి చేరే



అవకాశం ఉంది. మొదటి హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

తెలంగాణలో భారీ వర్షాలతో పలు రైళ్లు రద్దు
కరీంనగర్–కాచిగూడ, కాచిగూడ–నిజామాబాద్
కాచిగూడ–మెదక్, మెదక్– కాచిగూడ, బోధన్–
కాచిగూడ..ఆదిలాబాద్– తిరుపతి రైళ్లు రద్దు చేసిన ద.మ.రైల్వే
నిజామాబాద్– కాచిగూడ రైలు సర్వీస్ ను రద్దు చేసింది
మహబూబ్ నగర్ –కాచిగడ
షాద్‌నగర్ కాచిగూడ సర్వీసును కూడా పాక్షికంగా రద్దు చేశారు.

# సీ్స,ఎస్టీ రిజర్వేషన్లకు క్రిమిలేయర్ ముప్పును వ్యతిరేకిస్తున్నా

**సీ్స,ఎస్టీ రిజర్వేషన్లకు క్రిమిలేయర్ ముప్పును వ్యతిరేకిస్తున్నా**

**- బీమా కోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి.మహేష్.**

**- ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు రిజర్వేషన్లను కేంద్రం అమలు చేయాలని డిమాండ్**

**- పాఠ్య పుస్తకాలలో కాషాయకరణతో కూడిన మను ధర్మ శాస్త్ర వాదుల సిద్ధాంతాల ముద్రనను మానుకోవాలని డిమాండ్**




సత్యమేవ జయతే – రామగుండం
రామగుండం : బీమా కోరే గావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈమధ్యనే సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసిన యామన్ ప్రసాద్, రామ్ శంకర్, ప్రజాపతి అనే వ్యక్తులు ఓ.బీ.సీ.లకు ప్రస్తుతం ఉన్న విధంగా క్రిమిలేయర్ ను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా తీసుకురావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగింది. సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం సామాజిక సాధికారిక మంత్రిత్వ శాఖను వివరణ కోరింది ఈ సందర్భంగా భీమ కోరే గావ్ సేన డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒక్క వాక్యము తీర్మానాన్ని చేసి సుప్రీంకోర్టుకు సమర్పించాలి లేదా దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టవలసి వస్తుందని కేంద్ర ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశాడు. సామాజిక వెనుకబాటుతనకు ఏర్పాటు చేసింది ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అని, ఓబీసీలకు ఆర్థిక వెసులుబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చారు.

రాజ్యాంగ నిబంధన 335 ఎస్సీ,ఎస్టీల ప్రాతినిధ్యం గురించి వివరిస్తుంది. అలాగే రాజ్యాంగం నిబంధన16(4) ఎస్సీ,ఎస్టీ ఉ ద్యోగులకు పదోన్నతి గురించి వివరిస్తుంది. అంతేగాని కేంద్ర ప్రభుత్వం సామాజికంగా మరింత అంతరాలకు దారి తీయడమే కాకుండా రాజ్యాంగంలోని సామాజిక న్యాయానికి విరుద్ధంగా పరిపాలన చేయడం జరుగుతుంది.

సామాజిక వెనుక బాడుతనం, అంటరానితనం అనుభవిస్తున్న ఎస్సీ, ఎస్టి ల పై క్రీమీలేయర్ ప్రయోగం చేస్తే మాత్రం బిజెపి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించకోక తప్పదని హెచ్చరించారు.

ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కేంద్రం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా బీమా కోరే గావ్ సేన.

ఎంపీ అనురాగ్ ఠాగూర్ అధ్యక్షుడుగా కేంద్ర ప్రభుత్వం కమిటీ వేసింది ఆ కమిటీ దేశవ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలో అట్టడుగు వర్గాల వారికి 40 శాతం కంటే తక్కువగా రిజర్వేషన్లు జరుగుతున్నాయి అని రిపోర్టు ఇచ్చింది.

భారత రాజ్యాంగ సవరణ 2005 సంవత్సరం 93వ రాజ్యాంగ సవరణ చేసి ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని చేర్చింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రమతి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2014 ప్రకారం దేశంలో ఉన్న అన్ని ప్రైవేటు ఉన్నత విద్య సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు ఇచ్చింది.

పాఠ్య పుస్తకాలలో స్టేటు, సీ.బీ.ఎస్.ఈ. పాఠ్య అంశాల ముద్రనలను వీరా సావర్కర్ లాంటి మనుచరిత్రను పొందుపరచడం జరిగింది. అలాగే రాజ్యాంగ విలువైన ప్రజాస్వామ్య, లౌకిక వాదాన్ని, భిన్నత్వంలో ఏకత్వం, వంటి మౌలిక సూత్రాలను కనుమరుగు చేస్తుంది. కర్మ సిద్ధాంతాన్ని, ప్రశ్నలు అడగని ఆలోచించని యువతరాన్ని తయారు చేయడమే లక్ష్యంగా చేసుకుంటూ భారత రాజ్యాంగాన్ని కనుమరుగు చేసుకుంటూ ముందుకు సాగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి బీమా కోరే గావ్ సేన కార్యక్రమంలో అధ్యక్షుడు ఇరికి మహేష్, రేణిగుంట శ్రీనివాస్, బాదే. వెంకటేశం, కోత్వాల్ రాజయ్య, చాట్ల బన్నీ, తదితర భీమా కోరే గావ్ సేన సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పి..

**నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి..**

**విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖ సౌభాగ్యాలతో జీవించాలి..**

**ప్రజల సేవకు పోలీస్ శాఖ నిరంతరం సిద్ధం..**

**జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి గురువారం నాడు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీ వినాయకుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం మరియు ఆరోగ్యంతో సుఖంగా జీవించాలనే మనస్ఫూర్తి ఆకాంక్షను తెలిపినారు. జిల్లాలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని, పోలీస్ శాఖ నిరంతరం ప్రజల సేవకు సిద్ధంగా ఉందని" పేర్కొన్నారు. అలాగే ప్రజలందరూ వినాయక నవరాత్రులను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి మురళీధర్,వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేష్,ఏఓ జోతిర్మణి ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

## వికారాబాద్‌లో అదృశ్యమైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...
వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలానికి చెందిన చాకలి సంగమేశ్వర్ (38 సంవత్సరాలు) గత 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి అదృశ్యమయ్యారు. ఈ విషయమై ఆయన భార్య చాకలి లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సంగమేశ్వర్ కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికులు, రెస్క్యూ బృందాలు కలిసి కుంటల్లో, చెరువుల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. చిత్రంలో రక్షణ సిబ్బంది పడవలతో వెతుకులాట చేపడుతున్నారు
అదృశ్యమైన వ్యక్తి సంగమేశ్వర్ గురించి ఎవరైనా సమాచారం అందిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు ప్రజలను కోరారు..

## నాటి వామపక్ష పార్టీల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్‌సీపీఎం,సిపిఐ,సిపిఐఎంల్ న్యూడేమోక్రసిలి పార్టీలు 25సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలను అనుభవిస్తున్న ఉచిత విద్యుత్ అని సిపిఎం,సిపిఐ,సిపిఐ(%మీ%) న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శులు ఆర్ మహిపాల్, గోపాల్ రెడ్డి, మహేందర్ అన్నారు. విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పెట్టుబడి,శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేసిందని అన్నారు. ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15% విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకున్నదని, ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా,బాషీర్బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు.నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు. నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్, ధరలు పెరిగినట్లుగా విద్యుత్ చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని, సామాజిక న్యాయానికి పాతరేస్తారని, వ్యవసాయ రంగం కుంటుపడుతుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు, ధరల పెరుగుదలకు,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు.నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ను మరియు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేకంగా,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం %ఎజూఆ ఎజూఆఎశ్రీ% నాయకులు గీత మహేందర్, నవీన్ కుమార్, లక్ష్మయ్య, యాదయ్య, బిక్షపతి, అనసూయ, దశరథ్, లక్ష్మి, లక్ష్మమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. సాయం చేయండి..

## రాజ్‌నాథ్‌కు బండి సంజయ్ ఫోన్

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరదల్లో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఫోన్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాలో వరదల్లో 30 మంది చిక్కుకుపోయారని వెల్లడించారు బండి సంజయ్.

బాధితులను కాపాడేందుకు ప్రత్యేక వైమానిక దళ హెలికాప్టర్‌ను పంపించాలని బండి సంజయ్ కోరారు. ఈ విషయంపై రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. బాధితులను కాపాడేందుకు ప్రత్యేక వైమానిక దళ హెలికాప్టర్‌ను పంపాలని హకీంపేటలోని డిఫెన్స్ అధికారులను కేంద్ర రక్షణ మంత్రి కార్యాలయం అధికారులు ఆదేశించారు. వరద సహాయక చర్యల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఎన్డీఆర్ఎఫ్ దళాలు సిద్ధంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు..

## కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న స్వాతి హత్య పట్ల ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయాలి..

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, కార్యదర్శి వై గీత...**



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... స్వాతి స్వగ్రామమైనటువంటి వికారాబాద్ జిల్లా కామారెడ్డి గూడ లో తన తల్లిదండ్రులను పిఓడబ్ల్యు బృందం కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర బృందం స్పందిస్తూ హతురాలు స్వాతి హంతకుడు ఆమె భర్త మహేందర్ రెడ్డి ఇండ్లు పక్కపక్కనే ఉండటం మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కింది కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నందుకు అవమానంగా భావించి వారిని ఊర్లో లేకుండా కుట్రపూరితంగా హైదరాబాద్ పంపించి ఆ అమ్మాయిని అనేక హింసలకు గురిచేసి రెండుసార్లు గర్భవతి అయిన అమ్మాయిని అబార్షన్ చేయించి చివరకు పక్క ప్రణాళికతో ఆ అమ్మాయిని చంపి బాడీ పార్ట్స్ దొరకకుండా మాయం చేసిన సంఘటనలో ప్రధానంగా మేము గమనించిన విషయాలు..దీని వెనకాల ఒక మహేందర్ రెడ్డి కాదు ఇతరులు కూడా ఉండే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల హింస కుట్ర కూడా ఈ హత్య వెనకాల ఉంది. స్వాతి కుటుంబ సభ్యులు తల్లిదండ్రి ఎటువంటి రాజకీయ అండదండలు ఆర్థిక బలం లేని వారు కావడం వలన వారు ఏమీ చేయలేరన్న ధీమాతో స్వాతి చెల్లెల్ని తమ్ముడిని కూడా చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇది కులాంతర వివాహానికి ప్రతీకారంగా చేసిన పరువు హత్యగా మేం భావిస్తున్నాము. ఒక ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీని వేసి నిజాలను బయటకు తీసి నిందితులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో డబ్ల్యూ నాయకులు భారతి, ప్రేమలత, ప్రభావతి, అంజమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..



ఆదిలాబాద్ జిల్లా బజారహత్నూర్ మండలంలోని వర్తమన్నూర్ గ్రామంలో రెడ్డి కాలనీలో కొలువుదీరిన గణనాథుడు

## ఆనంద్ డాక్టర్ కు విధుల పట్ల నిర్లక్ష్యం, మెమో జారీ చేసిన కలెక్టర్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి :విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఆనంద్ కు మెమో జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం వికారాబాద్ జిల్లా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పని చేస్తున్న 9 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కలెక్టర్ అనుమతి లేకుండా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా బదిలీ చేయడం జరిగిందని, సిబ్బంది అందుబాటులో లేనందున పరిపాలన పనులకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆటంకం ఏర్పడినందున మెమో జారీ చేయడం జరిగిందని, అట్టి మెమో కు ఒక్క రోజులో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు..

## సయ్యద్‌పల్లి గ్రామంలో ఉర్సు ఉత్సవాలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి



..సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామంలోని దర్గాలో జరిగిన ఉర్సు ఉ త్సవాలలో పరిగి ఎమ్మెల్యే %ఒ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు, హైదరాబాద్%– %రంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్ రెడ్డి గారు మరియు అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారిని ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు

## ఎడిటోరియల్

# ఈ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు

%పార్లమెంట్ సమావేశాల ముగింపు సమయంలో హడావుడిగా 130 వ రాజ్యాంగ సవరణ బిల్లుతోపాటు మరో రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులు తమ పదవుల నిర్వహణలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు చోటివ్వకుండా జవాబుదారీతనంతో ఉండాలన్న లక్షంతో ఈ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టినట్టు కేంద్రం వెల్లడించింది. తీవ్ర నేరాభియోగాలున్న కేసుల్లో జైలుకెళ్లి 30 రోజుల్లోపు బెయిల్ పొందలేకపోయిన ప్రధాని నుంచి ముఖ్యమంత్రులు, మంత్రులు అయినాసరే పదవులు వెంటనే పోయేలా ఈ బిల్లు తెచ్చామని కేంద్రం చెబుతోంది. అయిదేళ్లకు మించి శిక్షపడడానికి అవకాశం ఉన్న తీవ్రమైన కేసుల్లోనే పదవిని వదులుకోవలసి వస్తుంది తప్ప చిన్న చిన్న ఆరోపణలతో కాదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వూలో వెల్లడించారు.బెయిల్ పొందిన వెంటనే నాయకులు తమ పదవులు స్వీకరించవచ్చని, 30 రోజులకు బదులు 40 రోజులకు బెయిల్ వస్తే 41వ రోజు మళ్లీ పొందవచ్చని షా చెప్పారు. అయితే విపక్షాలు, న్యాయకోవిదులు ఈ ప్రతిపాదనలు కేవలం అధికార కేంద్రీకరణ చట్టబద్ధం చేయడానికే అని ఆందోళన వెలిబుచ్చుతున్నాయి. ప్రధానికి కూడా ఈ ప్రతిపాదిత చట్టపరమైన పాలన వర్తిస్తుందని కేంద్రం చెబుతున్నా ఆచరణలో అసాధ్యం. ఎందుకంటే దరాప్తు సంస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ పరిపాలనా నియంత్రణలోనే ఉంటాయన్నది వాస్తవం. దర్యాప్తు సంస్థలు అనేక మంది విపక్ష ముఖ్యమంత్రులను అరెస్టు చేసినప్పటికీ ఏ దర్యాప్తు సంస్థా ప్రధానిని అరెస్టు చేయలేదు.ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ (ఇడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) తదితర కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరును పరిశీలిస్తే కేంద్రం కనుసన్నల్లో అవి ఎలా పని చేస్తున్నాయో అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం కొత్త బిల్లు ప్రతిపాదనల్లోని అసలు ఉద్దేశం రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా విస్తృతమైన అధికారాలతో ఏకపక్ష శక్తులతో తనను తాను బలోపేతం చేసుకోవడానికే అని తెలుస్తోంది. ఇక పోలీసు యంత్రాంగం అరెస్టు పట్లనే ఆసక్తి చూపిస్తుంది. బెయిల్ మంజూరు విషయం పరిశీలిస్తే ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్, అన్‌లాఫుల్ యాక్టివిటీస్ ప్రివెన్షన్ వంటి చట్టాల్లో నిబంధనలు చాలా కఠినతరంగా ఉండడంతో బెయిల్ దొరకడం అంత సులువు కాదు. బెయిల్ మంజూరు చేయడంలో న్యాయపరమైన వ్యత్యాసం స్వేచ్ఛను కలవరపెట్టే విధంగా, బెయిల్ మాట వదులుకోవలసిన విధంగా చేస్తోంది. అవినీతి అన్నది సమాజానికి ప్రమాదకరమైనదే. కానీ దానిని ఎదుర్కోడానికి న్యాయ సూత్రాలను పణంగా పెట్టకూడదు. గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి ఆరోపణల విచారణలు రాజకీయ ప్రేరేపితమైనవిగా స్పష్టమవుతుండడం గమనార్హం.ఎవరైనా ప్రతిపక్షానికి చెందిన వ్యక్తి అయితే దర్యాప్తును టార్గెట్‌గా చేసుకుంటున్నారు. కానీ ఆ వ్యక్తి బిజెపి వైపు మారితే ఇక దర్యాప్తు అన్నదే వెనక్కుపోతోంది. ఇప్పుడు ఈ కొత్త ప్రతిపాదనలు చట్టంగా మారి అమలులోకి వస్తే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి న్యాయమైన విచారణ కానీ, న్యాయపరమైన శిక్ష చెప్పనవసరం కానీ లేకుండానే కేవలం పోలీస్ చర్యతోనే బాధ్యతల నుంచి తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. బిల్లు నిశ్చయతను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనే దీన్ని అమలు చేస్తారని తెలుస్తోంది. ఇది కూడా ఫెడరల్ (సమాఖ్య) సూత్రాలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రతిపక్షానికి చెందిన ఒక ముఖ్యమంత్రి రానున్న ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో పోలింగ్‌కు నెల రోజుల ముందు ఏదో ఒక పన్నాగంతో అరెస్టు చేయిస్తే అతని పార్టీ నిర్వీర్యమైపోతుంది. అరెస్టయి కస్టడీలో ఉన్నంత మాత్రాన ఎవరూ దోషి కాదు. అరెస్టయిన వ్యక్తి నిర్దోషి కావచ్చు.

కానీ ఈలోగా ఆ వ్యక్తి నేరం చేసిన వాడిగా ప్రజల దృష్టిలో ముద్రపడేలా చేయడమే ఈ తతంగం. నేరం రుజువయ్యే వరకు ఎవరినీ దోషిగా చూడకూడదన్న న్యాయశాస్త్ర సిద్ధాంతానికి ఈ రాజ్యాంగ సవరణ తూట్లు పొడుస్తుంది.

అధికారంలో ఉన్న పాలకవర్గం తమ ప్రత్యర్థి ముఖ్యమంత్రిని అరెస్టు చేయించి, ఆ ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు చేయవచ్చు. ప్రభుత్వాలను పడగొట్టడానికి బ్యాలట్ కన్నా లాకప్ ఒక మార్గంగా మారుతుంది. అరెస్టయిన వారు బెయిల్ సంపాదించ లేకుండా మాయోపాయాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. బెయిల్ దరఖాస్తును పరిశీలించే జడ్జీలు ఎవరు పాలిస్తారో నిర్ణయించే శక్తిమంతులుగా మారతారన్న అపోహలు కలుగుతున్నాయి. పెండింగ్ కేసుల భారంతో సతమతమవుతున్న కోర్టుల్లో కేసుల విచారణ పూర్తి కావడానికి ఎంత కాలం పడుతుందో అందరికీ తెలిసిందే.

రాజకీయ అవినీతిని తుదముట్టించడానికి ఈ 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును అమలు లోకి తెస్తున్నామని పదేపదే గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం తమ కనుసన్నల్లో మెలిగే దర్యాప్తు సంస్థలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడంతోపాటు ఆ సంస్థలపై విశ్వసనీయతను పెంచడానికి ప్రయత్నించాలి. ఇడి వంటి దర్యాప్తు సంస్థలు హద్దులు మీరుతున్నాయని సుప్రీం కోర్టు ధర్మాసనం కూడా అనేకసార్లు మందలించిన సంగతి తెలిసిందే.గత పదేళ్లలో ఇడి 193 మంది రాజకీయ నాయకులపై కేసులు బనాయించగా, వారిలో కేవలం ఇద్దరికే శిక్షపడడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. అరెస్టయిన ఆప్ ప్రభుత్వ మంత్రి సత్యేంద్రజైన్ పై సిబిఐ నాలుగేళ్లు దర్యాప్తు జరిపినా చివరకు తేల్చలేక కేసును మూసివేస్తున్నట్టు న్యాయస్థానానికి వెల్లడించడం దర్యాప్తు సంస్థల నిర్వాకానికి అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలో వస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లు కేవలం విపక్షాలను టార్గెట్ చేయడానికే అన్న వాస్తవం అంతర్గతంగా తెలుస్తోంది. అంతేకాదు ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమే.

# ఆర్థికానికి ప్రమాద ఘంటికలు

%తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉద్యోగుల తొలగింపు (%ఖుఎశీటట%) అంటే ఆర్థిక సవాళ్లు లేదా పని లేకపోవడంవల్ల ఉద్యోగులను పని నుండి తీసివేయడం. ఈ భావన 1980 -90లలో వాటాదారుల విలువను పెంచడానికి ఖర్చు తగ్గించే వ్యూహంగా, విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చినప్పటికీ, ఉద్యోగుల తొలగింపులు తరచుగా అనిశ్చితిని సృష్టించడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం, ఉద్యోగుల ప్రేరణను, ధైర్యాన్ని దెబ్బతీస్తాయి. ఇటీవల కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఒత్తిళ్లు, పెట్టుబడిదారుల డిమాండ్లు, పునర్నిర్మాణం, కృత్రిమ మేధస్సు(ఎఐ), క్లౌడ్ కంప్యూటింగ్, స్థిరత్వం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల వైపు మారడం వల్ల ఉద్యోగుల తొలగింపులను అమలు చేస్తున్నాయి.

భారతదేశంలో అతిపెద్ద ఐటి సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన శ్రామిక శక్తిని 2%(ది12,000 ఉద్యోగాలు) తగ్గిస్తోంది. అమేజాన్, మెటా, సిస్కో %మాఝిఓశీఅ, వీమ్ఝ%(10,000 ఉద్యోగ విరమణలు), సిస్కో (%జఱఅంఏశీ%), డెల్(%ణవశ్రీశ్రీ%) కూడా తగ్గించుకున్నాయి. టెక్ సంస్థలతోపాటు, పిడబ్లుసి (%ూతీఱఎవ ఔఫవతీష్ట్రశీబంవ జశీశీజూవతీం%) 1,500మంది అమెరికా ఉద్యోగులను తొలగించింది. రిటైల్, మీడియా (ఉదా., డిస్నీ, సిఎన్ఎన్), బయోటెక్ /ఫార్మా రంగాలు కూడా ఆర్థిక ఒత్తిళ్లు, కృత్రిమ మేధస్సు (ఎఐ) ఏకీకరణ, వ్యూహాత్మక మార్పుల కారణంగా విస్తృతమైన కోతలను చవిచూశాయి.వీడియో గేమ్ పరిశ్రమ 2022 నుండి 2025 మధ్యకాలం వరకు 35,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను కోల్పోయింది. 2025 మొదటి ఐదు నెలల్లో అమెరికాలోనే దాదాపు 7,00,000 ఉద్యోగాలు పోయాయి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 80% పెరుగుదలను సూచిస్తుంది. 2025లో కూడా టెక్ లేఆఫ్ బలంగా ఉంది, 2024తో పోలిస్తే ఎక్కువ ఉద్యోగాల తగ్గింపు ధోరణిని కొనసాగిస్తోంది. స్వతంత్ర ట్రాకర్ లేఆఫ్స్ (%ఖుఎశీటటం.టఎఱ%) ప్రకారం, గత సంవత్సరం 549 కంపెనీలలో 1,50,000 కంటే ఎక్కువ టెక్ ఉద్యోగాలు తొలగించబడ్డాయి. 2025లో ఇప్పటివరకు 22,000 కంటే ఎక్కువ టెక్ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు, ప్రతి నెలా తొలగింపులు జరుగుతున్నాయి. జనవరిలో 2,403 మంది, ఫిబ్రవరిలో 16,234 మంది, మార్చిలో 8,834 మంది, ఏప్రిల్‌లో 24,500 మంది, మేలో 10,397 మంది, జూన్‌లో 1,606 మంది, జులైలో 16,142 మంది ఉద్యోగులను తొలగించినట్లు ప్రకటనలు ఉన్నాయి. ఈ వివరాలు టెక్ రంగంలో కొనసాగుతున్న అస్థిరతను నొక్కి చెబుతున్నవి.ఆకస్మిక తొలగింపులు ఉద్యోగులకు మాత్రమే కాకుండా చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి. తరచుగా కార్మికులకు ఆర్థిక అస్థిరత, ప్రయోజనాల నష్టం ఆందోళన, ఒత్తిడి, నిరాశ వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కెరీర్ అంతరాయాలు సర్వసాధారణం. ముఖ్యంగా విస్తృతమైన కోతలను ఎదుర్కొంటున్న పరిశ్రమలలో, వ్యక్తులు తక్కువ జీతం లేదా సంబంధం లేని ఉద్యోగాలలోకి బలవంతంగా పంపబడతారు. కంపెనీలు కూడా తమంతట తాముగా ప్రతిష్ఠకు నష్టం, ఉత్పాదకత కోల్పోవడం, మిగిలిన సిబ్బందిలో తక్కువ నైతికత, చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవచ్చు. విస్తృత స్థాయిలో ఉద్యోగుల తొలగింపులు అధిక నిరుద్యోగానికి, వినియోగదారుల ఖర్చు తగ్గడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థలకు హాని కలిగించడానికి దోహదం చేస్తాయి.

ఫలితంగా మార్కెట్ అస్థిరత కూడా ఉండవచ్చు, సామాజికంగా ఉద్యోగుల తొలగింపులు అసమానతను తీవ్రతరం చేస్తాయి. ప్రజల నమ్మకాన్ని తగ్గిస్తాయి. బలమైన కార్మిక రక్షణలు, నియంత్రణ సంస్కరణల కోసం ఆందోళనలు రేకెత్తిస్తాయి. 2025లో భారతదేశం ముఖ్యంగా టెక్, స్టార్టప్ సమాచారం, సాంకేతికత (ఐటి) సేవల రంగాలలో గణనీయమైన తొలగింపులను చవిచూసింది. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్లు, ఎఐ ఆధారిత ఆటోమేషన్, నిధుల కొరత కార్పొరేట్ పునర్నిర్మాణం కారణంగా ఇది జరిగింది. సమాచారం, సాంకేతికత (ఐటి), సాఫ్ట్‌వేర్ సేవలలో, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) 12,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించింది %-% ఇది ఇప్పటివరకు అతిపెద్ద తగ్గింపు అయితే ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హిందుస్తాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ (హెచ్‌ఎల్‌సి) సంస్థలు టెక్ మార్జిన్ ఒత్తిళ్లు, ప్రపంచ ఒప్పందాలను ఆలస్యం చేయడం వల్ల నియామకాలను తగ్గించాయి లేదా సిబ్బందిని తొలగించాయి.పునర్నిర్మాణంలో భాగంగా కాగ్నిజెంట్ ఇండియా కూడా మిడిల్-మేనేజ్‌మెంట్ నియామకాలను తగ్గించింది. ప్రధాన నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్టార్టప్ వ్యవస్థ ఆగస్టు 2025 నాటికి 17,000 కంటే ఎక్కువ తొలగింపులను చూసింది. బైజస్, ఓలా ఎలక్ట్రిక్, జొమాటో (బ్లింకిట్), ఉడాన్, మీషో, షేర్‌చాట్, అనాకాడెమీ వ్యాపార పునర్వ్యవస్థీకరణ కారణంగా ఉద్యోగ కోతలు విధించాయి. ఫిన్‌టెక్‌లో, పెటిఎం, రేజర్‌పే, ఫోన్‌పే ముఖ్య కార్యకలాపాలు, బ్యాకెండ్లలో సిబ్బందిని తొలగించాయి. వీటిని తరచుగా ఎఐ భర్తీ చేసింది.రిటైల్, ఇ- కామర్స్‌లో, రిలయన్స్ రిటైల్, ఫ్యూచర్ గ్రూప్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఇండియా వంటి సంస్థలు విస్తృత ఖర్చు, వ్యూహాత్మక సర్దుబాట్లలో భాగంగా బ్యాకెండ్ నియామకాలను నిశ్శబ్దంగా తగ్గించాయి. ఆర్థిక అనిశ్చితి, తరచుగా కార్పొరేట్ పునర్నిర్మాణాలు జరిగే సమయాల్లో, ఉద్యోగులు తమ వృత్తిపరమైన భవిష్యత్తును కాపాడుకోవడానికి చురుకైన కెరీర్ రక్షణ వ్యూహాలను అవలంబించడం చాలా అవసరం. ముఖ్యంగా, ఎఐ, సైబర్ సెక్యూరిటీ, క్లీన్ టెక్, డీప్ టెక్ వంటి అధిక- వృద్ధి రంగాలు చురుకుగా నియామకాలను కొనసాగిస్తున్నాయి, శిక్షణ, కెరీర్ పరివర్తనకు ఆశాజనకమైన మార్గాలను అందిస్తున్నాయి.దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్ల భవితవ్యం ప్రమాదపుటంచులపై ఉంది. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టాలు ఉద్యోగులు, పెన్షనర్ల భద్రతపై కత్తిలా వ్రేలాడుతున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రమాదం లేకపోయినా ప్రమాదపు అంచులపై కాలం నడక తప్పడంలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదం పొందిన 'ఫైనాన్షియల్ బిల్లు- 2025' పెన్షనర్ల పాలిట శాపంగా మారింది. ఆ బిల్లులో స్పష్టంగా లోక్ మత్ కమిషన్ చేసిన పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ఉపసంహరించుకోవాలన్న సూచనలు పొందుపరిచారు. కనుక 2026లో బిల్లు ఆచరణలోకి వచ్చే నాటినుండి పెన్షనర్ల పదవీ విరమణ బెనిఫిట్స్‌కు సర్వమంగళం పాడినట్లే? ఇదిలా ఉండగా ఆ బిల్లులోనే పెన్షనర్ల భద్రతకు సంబంధించిన అంశాలకు, సంబంధించి పెన్షన్ పెంపుదలపై ప్రభుత్వం అనుమతుల మేరకు అనే వాక్యం చేర్చడం వలన పెరిగే కరువు భత్యం, వేతన సవరణలు వర్తింపజేయడం ఆయా ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలకు వదిలివేయడం జరిగింది.

అటూ, ఇటూ కాని స్పష్టత లేని వాక్యాలు చట్టంలో మర్మగర్భితంగా చేర్చడం వలన ఆయా ప్రభుత్వాలు పెన్షనర్లకున్న హక్కును లాగేసుకునే (%బంబతీజూ తీఅస్త్రష్ట్ర%) ప్రమాదం సైతం పొంచి వుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 2014, ఏప్రియల్ నుండి రిటైర్ అయిన 8 వేల మంది రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 16 లక్షల గ్రాడ్యుయేటీతోపాటు, పెన్షన్ కమిటేషన్, దాచుకున్న జనరల్ ప్రావిడెంట్ ఫండ్, ఎర్నడ్ లీవు ఎన్‌క్యాస్‌మెంట్ సొమ్ములు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది. రిటైర్ ఉద్యోగుల ఈ బకాయిల మొత్తం రూ. 9 వేల కోట్లు పైమాటే నని ఒక అంచనా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బకాయిలు ఎప్పుడు మంజూరు చేస్తుందోనని రిటైర్ ఉద్యోగులు ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తున్నారు. 1982లో సుప్రీం కోర్టు రిటైర్ ఉద్యోగి డియస్ నకాలి కేసులో పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే దయాదాక్షిణ్యం కానేకాదు.ఉద్యోగుల గత సేవలను దృష్టిలో ఉంచుకొని పెన్షన్ పొందే హక్కు వారికి సంక్రమిస్తుందని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంతోపాటు, ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం, పే కమిషన్ పెన్షన్లు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఆ తీర్పు ఇచ్చిన రోజునే డిసెంబర్ 17నే దేశవ్యాప్తంగా రిటైర్ ఉద్యోగులు పెన్షన్ డేగాజరుపుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పెన్షనర్ల గురించి సానుభూతితో ఆలోచించే స్థితి కనిపించడం లేదు. ఇక పోతే మరో పిడుగులాంటి సమాచారం ఏమంటే! ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన ఆత్మీయ మిత్రుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఆదర్శంగా తీసుకుని ఉద్యోగులను అర్థాంతరంగా తొలగించే హక్కును చట్టంగా చేయబోతున్నట్లు సమాచారం ఉంది. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ అధికారంలోకి రాగానే ఆర్థిక స్థిరత్వం పేరుతో లక్షలాది మంది ఉద్యోగులను తొలగించారు.ప్రపంచ దేశాలపై ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేశారు. ఇదే బాటలో మన నరేంద్ర మోడీ కొందరు పనిచేయని ఉద్యోగులను, మరికొందరు అవినీతిపరులైన ఉద్యోగులను, రెడ్ టేపిజం ప్రదర్శించి ప్రజలను చులకనగా చూసే ఉద్యోగులపై వేటు వేసే పేరుతో రాజ్యాంగ చట్టంలోని ఆర్టికల్ 311ను సవరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(1) అనేది ఉద్యోగిని అర్థాంతరంగా డిస్మిస్ చేయడాన్ని లేదా తొలగించడాన్ని, ర్యాంకు తగ్గించడంలో ప్రభుత్వ చర్యలనుండి భద్రత కల్పిస్తుంది. ఇక ఆర్టికల్ 311 (2) నిబంధనలు కేవలం క్రిమినల్ కేసులో శిక్షపడ్డప్పుడు, మరికొన్ని తీవ్రమైన సందర్భాల్లో చర్యలు తీసుకోవడం, అది ఉద్యోగికి సమాచారం ఇచ్చి, సంజాయిషీ చెప్పుకునే అవకాశం ఇచ్చి మాత్రమే సంబంధిత ఉద్యోగిని తొలగించే అవకాశం ఉంటుంది. రాజ్యాంగంలో ఉద్యోగులకు భద్రత కల్పిస్తున్న 311 ఆర్టికల్‌లో సవరణ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఉంది.ఇదే జరిగితే దేశవ్యాప్తంగా ఉన్న 4.5 కోట్లమంది ఉద్యోగుల ఉద్యోగభద్రత ప్రమాదంలో పడినట్లే? అంటే ఈ సంఖ్య దేశ జనాభాలో 3% ఉంటుంది. రాజ్యాంగ చట్టం తయారు చేసిన నాడు ప్రభుత్వంలో ఉద్యోగుల పాత్ర చాలా కీలకం అయినది. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ పరిపాలనలో ఉద్యోగులు పరిస్థితి ప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండేది. నిర్దాక్షిణ్యంగా, అర్థాంతరంగా ఉద్యోగులను తొలగించే వారు. ఆ స్థితినుండి మన ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ ముసా యిదాలోనే అంబేద్కర్ ఉద్యోగ భద్రత, ప్రభుత్వాల నుండి రక్షణ కల్పించారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు రావడంతో కాగితాలు బదులు కంప్యూటర్ పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఐటి లాంటి రంగాల్లో ప్రైవేటు ఉద్యోగాలు అవకాశంగా రావడం, అటు తర్వాత రెగ్యులర్ నియామకాలకు బదులు ఔట్‌సోర్సింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగుల ప్రాధాన్యత తగ్గింది.ఉద్యోగులు కూడా చాలా సందర్భాల్లో చాలా మంది ఉద్యోగులు తమ చేతిలో ఉన్న అధికారం దుర్వినియోగం చేయడం, కొందరు అదే పనిగా అవినీతి రూపాలుగా తమ సేవలను మార్చడం, ప్రజాసేవకులుగా కాకుండా తామేదో ప్రత్యేక వర్గం అన్న భావనలు కొందరు ఉద్యోగుల్లో ఏర్పడి ప్రజలతో సత్సంబంధాలు కోల్పోయిన స్థితి ఉంది. అదే సమయంలో రిటైర్మెంట్ పొందిన ఉద్యోగుల స్థానంలో ఖాళీలు భర్తీ చేయకపోవడం సైతం ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య క్రమానుగతంగా తగ్గిపోయోలా చేసింది. ప్రైవేటు రంగంలో పని చేయని ఉద్యోగులను, పని ఇవ్వలేని ఉద్యోగులను బెంచిపై నుంచి తొలగించే విధానాలు చూసిన పాలకుల్లో తమకు అలాంటి అధికారం ఉండాలనే వాంఛలు ఆధునిక ప్రభుత్వాలకు కలుగుతున్నాయి. ఇప్పటి ఉద్యోగులు పని విధానం కూడా చాలా మారింది. గతంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా తమ పని తాము నిబంధనలు, నియమాలు అనుసరించి చేసుకుపోయో వారు. కానీ మారుతున్న రాజకీయ చక్రబంధంలో ఉద్యోగులు పాలకుల చెప్పుచేతల్లో పనిముట్లుగా మారడంతో ఇప్పుడు ఉద్యోగులు పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారింది.దానివలన ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధాన కర్తలుగా ఉండాల్సిన ఉద్యోగుల గౌరవం, వృత్తి నిబద్ధత క్రమంగా క్షీణించాయి. ఫలితంగా ప్రజలకు, ప్రభుత్వాలకు కొరగాకుండాపోయో విచిత్రమైన స్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 311 ప్రకారం సంక్రమించిన హక్కులను తొలగిస్తున్నా, సవరిస్తున్నా కనీసం స్పందనలేని స్థితి నెలకొంది. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న చట్టాల్లో మార్పుల్లో లేదా సవరణల్లో ఆర్టికల్ 311 కూడా ఒకటి కావడం పెద్ద విశేషం ఏమీ కాదు? ఇదే జరిగితే ప్రైవేటు ఉద్యోగుల మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేనట్లే! అంతేకాదు నిరంకుశ ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు ఉద్యోగులను వారి చేతిలో పావులుగా మార్చుకోవడానికి సైతం ఈ చట్టసవరణ తోడ్పడే ప్రమాదం కూడా ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అమిత్ షా దుమారం!

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను గెలిపించుకోవడానికి ఎన్‌డిఎకు స్పష్టమైన ఆధిక్యం ఉండటంతో ప్రతిపక్షాలు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించినప్పుడు ఎవ్వరూ పెద్దగా పట్టించుకోలేదు. కేవలం తన ఉనికి కోసమే ఓ రాజకీయేతర అభ్యర్థిని పోటీకి తీసుకు వచ్చారని అందరూ భావించారు. అయితే జస్టిస్ సుదర్శన్ రెడ్డి గురించి హెూమ్ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. నేడు దేశంలో ఇంకా నక్సల్ సమస్య కొనసాగడానికి ఆయన 14 ఏళ్ళ క్రితం ఇచ్చిన తీర్పు కారణం అంటూ ఆయన ఆరోపణలు చేయడం అందరినీ విస్మయానికి గురిచేశాయి. తనను అభ్యర్థిగా ప్రకటించగానే ఈ పోటీని వ్యక్తుల మధ్య పోటీగా భావించడం లేదని, సైద్ధాంతిక పోరాటంగా భావిస్తున్నానని అంటూ సుదర్శన రెడ్డి ఎంతో హుందాగా వ్యవహరించారు. పైగా, ఆ తీర్పు తన వ్యక్తిగత తీర్పు కాదని, సుప్రీంకోర్టు తీర్పు అంటూ మర్యాదగా స్పందించారు.అయితే అంతటితో ఆగకుండా అమిత్ షాతో పాటు మరికొందరు బిజెపి నేతలు వ్యక్తిగత దూషణలకు దిగడంతో నక్సల్ సమస్యపై ఈ ప్రభుత్వ విధానం ఏమిటి? అనే ప్రశ్న తలెత్తుతుంది. అసలు సల్వాజుడం అంటే ఏమిటనే ప్రశ్నలు నేడు మరోసారి తలెత్తుతున్నాయి. 2000 వ దశకం ప్రారంభంలో దేశంలో 200కు పైగా జిల్లాలు నక్సల్స్ హింసాకాండతో రగిలిపోతున్నాయి. ఆ సమయంలో చత్తీస్‌గఢ్ అత్యంత ప్రభావితమైన రాష్ట్రాలలో ఒకటి. తీవ్ర హింసను చూసింది. అధికారిక గణాంకాల ప్రకారం, 2005 నుండి 2011 మధ్య, బస్తర్‌లోనే 1,019 మంది గ్రామస్థులు, 726 మంది భద్రతా సిబ్బంది, 422 మంది మావోయిస్టులు మరణించారు.నక్సల్స్ విసిరిన భద్రతా సవాళ్లకు ప్రతిస్పందనగా, చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సల్వా జుడుం (గోండిలో 'శాంతి యాత్ర') అనే అప్రమత్త ఉద్యమాన్ని నిర్వహించింది. స్థానిక గ్రామస్థులను కోయా కమాండోలు అని కూడా పిలువబడే ఎస్పీలను సాయుధ సమూహాలుగా సమీకరించింది. స్థానిక కాంగ్రెస్ నాయకుడి నేతృత్వంలో ఈ ఉద్యమం ప్రారంభం కాగా, నాటి రామన్ సింగ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేసింది. కేంద్రంలోని యుపిఎ ప్రభుత్వం అండగా నిలబడింది. అయితే అప్పుడే ఈ ప్రయత్నం అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలకు గురయింది. గిరిజన యువకులను, కొందరు మైనర్‌లను సైతం, చాలా మంది 5వ తరగతి కన్నా ఎక్కువగా చదవని వారికి ఆయుధాలు సమకూర్చి, కొద్దిపాటి శిక్షణతో 'ఆత్మరక్షణ' పేరుతో నక్సల్స్‌పై పోరుకు ఉసిగొల్పడం కలకలం రేపింది. 2011లో నందిని సుందర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ చత్తీస్‌గఢ్ కేసులో జస్టిస్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం, చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు తిరుగుబాటును ఎదుర్కోవడానికి గిరిజన యువతను ప్రత్యేక పోలీసు అధికారులుగా ఉపయోగించే పద్ధతికి ముగింపు పలికింది. జస్టిస్ రెడ్డి సల్వా జుడుం తీర్పును వెలువరించకపోతే '2020 నాటికి నక్సల్ ఉగ్రవాదం అంతమై ఉండేది' అని షా ఇప్పుడు చెబుతున్నారు. న్యాయపరమైన తీర్పును న్యాయమూర్తి వ్యక్తిగత అభిప్రాయాలతో సమానంగా పరిగణించడం కలకలం రేపింది. పైగా, నక్సలైట్లకు గట్టి మద్దతుదారుడైన సుదర్శన్ రెడ్డిని 'ఇండియా' కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసుకోవడం వెనుక వామపక్షాల ఒత్తిడి ఉందని కూడా అమిత్ షా ఆరోపించారు. సల్వాజుడుం కేసు తీర్పులో నక్సలిజాన్ని గానీ, దాని భావజాలాన్ని గానీ ఎక్కడా సమర్థించినట్లు న్యాయమూర్తి పేర్కొనలేదు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు గౌరవప్రదంగా, భావజాల కేంద్రీకృతంగా జరగాల్సిన ఎన్నికలని పేర్కొంటూ ఉపరాష్ట్రపతి ఎన్నికలు వ్యక్తుల మధ్య జరగవని, అయినప్పటికీ అత్యున్నత పదవిలో ఉన్న హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు దేశ న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసేలా ఉన్నాయని అంటూ పలువురు మాజీ న్యాయమూర్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పైగా, ఇది సుప్రీం కోర్టు న్యాయమూర్తులపైనా ప్రభావం చూపనుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉపరాష్ట్రపతి ఎన్నికను గౌరవప్రదంగా భావించాలని, వ్యక్తిగత దూషణలు, పేరుపెట్టి అవమానించడం వంటి అసభ్య రాజకీయాలకుచోటు ఉండకూడదనీ అమిత్ షాకు హితవు పలికారు. కరడుగట్టిన సోషలిస్టుగా పేరొందిన సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్రం, సామాజిక న్యాయం, రాజ్యాంగపరమైన హక్కులకు కట్టుబడి ఉండే వ్యక్తిగా పేరొందారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎ అభ్యర్థి రాధాకృష్ణన్ ఎన్నడూ పౌరుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువల పట్ల నిబద్ధత ప్రదర్శించిన దాఖలాలు లేవు. జార□ండ్ గవర్నర్ గా ఇడి దాడుల అనంతరం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు వచ్చిన హేమంత్ సొరేన్‌ను ఆ వెంటనే రాజ్‌భవన్ ఆవరణలోనే అరెస్ట్ చేస్తే ఆయన ప్రేక్షకునిగా మిగిలిపోయారు. రాజ్‌భవన్ గౌరవం కాపాడటం కోసం బైటకు వచ్చే వరకు ఆగితే తానే లొంగిపోతానని చెప్పినా వినిపించుకోలేదు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు తిరిగి సొరేన్‌ను ముఖ్యమంత్రిగా చేయడం గమనిస్తే నాటి గవర్నర్ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు స్పష్టం అవుతుంది.

ప్రజాస్వామ్యంలో విభిన్న సైద్ధాంతిక ప్రవాహాలకు స్వేచ్ఛ ఉంటుంది. అయితే తమ లక్ష్య సాధనకు ఆయుధాలను, హింసను ఓ మార్గంగా మావోయిస్టులు ఎంచుకోవడమే అభ్యంతరకరం. అందుకనే అటువంటి సంస్థలపై నిషేధం విధిస్తున్నారు. వాస్తవానికి మావోయిస్టుల అంశంపై బిజెపి జాతీయ స్థాయిలో ఎన్నడూ స్పష్టమైన ఓ విధానం ప్రకటించలేదు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో మావోయిస్టుల హింసకు ఎబివిపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు బలవుతున్న సందర్భంగా 'సైద్ధాంతిక పోరాటం' చేశారు గాని, జాతీయ స్థాయిలో చేయలేదు.వాజపేయి హయాంలో ఎపి నుండి కొందరు ప్రముఖులు నక్సల్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం ఓ విధానం అనుసరించాలని నాటి హెూంమంత్రి ఎల్‌కె అద్వానీని కలిసి సూచిస్తే, ఆయన చాలా తేలికగా కొట్టిపారవేసారు. ఎటువంటి ఆసక్తి చూపలేదు. దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద అంతర్గత శాంతిభద్రతల సమస్య నక్సలిజం అని మొదటగా చెప్పిన ప్రధాని మన్మోహన్ సింగ్ అని గుర్తుంచుకోవాలి. దేశం నుండి నక్సలిజాన్ని తుడిచిపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పని చేయాలి అంటూ మొదటగా ప్రణాళికాయుతంగా అడుగులు వేసింది హెూం మంత్రిగా చిదంబరం. ఈ దిశలోనే ఎన్ఐఎను ఏర్పాటు చేశారు. ఆనాడు చిదంబరం ప్రయత్నాలను నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీతో సహా బిజెపి ముఖ్యమంత్రులు వ్యతిరేకించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దళాలు ఉమ్మడిగా నాడు ప్రారంభించిన వేట కారణంగానే నేడు అమిత్ షా మార్చి, 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుదముట్టిస్తామని చెప్పగలుగుతున్నారు. ఈ సందర్భంగా అమిత్ షా మరో అంశాన్ని గుర్తుంచుకోవాలి. కేవలం తుపాకీలతో, సాయుధ దళాలతో ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని తుదముట్టింపలేము. ఆ విధంగా ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. స్థానిక ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి.జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుతో ఉగ్రవాదులను అణచివేశామని చెబుతున్నారు. అయితే సుమారు రెండు లక్షల మంది సాయుధ దళాలను ఇప్పుడు అక్కడ ఎందుకు మోహరింపల్సి వచ్చింది? కొద్ది రోజుల క్రితం ఆగస్టు 15న స్థానిక ప్రజలు ఎవ్వరూ లేకుండా కేవలం సాయుధ దళాల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవం ఎందుకు జరపాల్సి వచ్చింది? సింహావలోకనం చేసుకోవాలి. 1992లో పంజాబ్ తీవ్రమైన ఉగ్రవాదం పిడికిలితో మగ్గుతున్న సమయంలో ముఖ్యమంత్రిగా తిరిగి వచ్చిన బియాంత్ సింగ్, నాటి డిజిపి కెపిఎస్ గిల్ కలిసి స్థానిక ప్రజలను విశ్వాసంలోకి తీసుకొని ఏ విధంగా ఉగ్రవాదాన్ని కట్టడి చేశారో ఓ సారి పరిశీలన చేసుకోవాలి.కొద్ది రోజుల క్రితం హెూం శాఖ సహాయమంత్రిగా ఉన్న బండి సంజయ్ కుమార్ నక్సల్స్‌తో చర్చలు అంటున్న వారిని ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. ఈశాన్య రాష్ట్రాలలో తీవ్రవాద బృందాలతో ఏ విధంగా చర్చలు జరిపి, శాంతియుత వాతావరణం నెలకొల్పే ప్రయత్నం జరిగిందో గుర్తెరగాలి. నాగాలాండ్‌లోని తీవ్రవాదులతో దశాబ్దంన్నర కాలంకుపైగా జపాన్ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. ఈ చర్చలకు శ్రీకారం చుట్టింది వాజపేయి ప్రభుత్వం. ఈ చర్చల ప్రక్రియలో చివరి దూత ఆర్‌ఎన్ రవి నేడు తమిళనాడు గవర్నర్. నాగాలాండ్‌లో చర్చల ఫలితంగా భారత సైన్యంలో విలీనమైన తీవ్రవాద గ్రూపులకు చెందిన రెండు బెటాలియన్‌లు కార్గిల్ యుద్ధం సందర్భంగా వీరోచితంగా పోరాడి దేశభక్తిలో తమకు మరెవ్వరూ తీసిరారని నిరూపించారు.జమ్మూకశ్మీర్‌లో 1980 దశకం ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష విధానాల కారణంగా చెలరేగిన తీవ్రవాదం స్థానిక యువతకు పరిమితమై ఉండేది. నాడు పాకిస్తాన్ పంపిన సీమాంతర ఉగ్రవాదులతో వారు సాయుధ ఘర్షణలకు దిగేవారు.

## జిన్నారం-జంగంపేట రహదారి మూసివేత



– జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జిన్నారం-జంగంపేట ప్రధాన రహదారి మూసి వేశారు. వరద నీరు రహదారిపైకి చేరడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

వర్షాలు పడినప్పుడల్లా ఇదే సమస్య పునరావృతమవుతుందని, రహారిపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలుగా ఇలాగే సమస్య ఎదురవుతున్నా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రహదారిపై బ్రిడ్జ్ నిర్మాణం అత్యవసరమని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## రైతుల భూములు గుంజుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### - జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ



జిన్నారం, జగపేట రైతుల భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయంగా గుంజుకుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ విమర్శించారు. వారి పాలనలోనే జిన్నారం సర్వే నంబర్ 1, జగపేట సర్వే నంబర్ 376 భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. జిన్నారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్డే కృష్ణ మాట్లాడుతూ రైతులను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని వ్యాఖ్యానించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో రైతులు వారికి గుణపాఠం నేర్పుతారని అన్నారు. రైతుల వెన్నంటే కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ నిలుస్తుందని, ప్రజా ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బొల్లారంలో

## చెత్త దహనం నిషేధంపై అవగాహన




మున్సిపల్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా 88వ రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో పరిశ్రమల యజమానులు, పట్టణ ప్రజలకు వాయు కాలుష్యం వల్ల కలిగే అనారోగ్యం, పర్యావరణ నష్టం, చట్ట ఉల్లంఘనలపై తీసుకునే చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవీందర్, తహసీల్దార్ దేవదాస్, సీఐ రవీందర్ రెడ్డి చెత్త దహనం మానుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.

## 1,071 మందిని కాపాడిన రెస్క్యూ బృందాలు



రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా సహాయక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 1,071 మందిని రెస్క్యూ బృందాలు సురక్షితంగా కాపాడినట్టు ప్రభుత్వం పేర్కొంది. అలాగే, వరద ప్రభావిత ప్రాంతాల్లో 1,000 మందికి ఆహార పదార్థాలు అందజేసినట్టు తెలిపింది. ఈ సహాయక చర్యల్లో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్‌డిఆర్‌ఎఫ్), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్), స్థానిక పోలీసు బృందాలు పాల్గొన్నట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే కొన్నిచోట్ల వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ల సహాయంతో ఆహార పదార్థాలు అందజేసినట్టు ప్రభుత్వం వెల్లడించింది. కామారెడ్డి, మెదక్, ఖమ్మం వంటి తీవ్ర వరద ప్రభావిత జిల్లాల్లో ఈ రెస్క్యూ ఆపరేషన్లు జరిగాయని ప్రభుత్వం పేర్కొంది.

# జల విలయం.. గజగజ వణికిన ఉత్తర తెలంగాణ







మొగులు పగిలింది. ఆకాశం బద్దలైంది. కనీవినీ ఎరగని రీతిలో కురిసిన కుంభవృష్టి వానకు కామారెడ్డి కకావికలమైంది. భీకరవర్షాలతో వరద ముంచెత్తింది. ఉత్తర తెలంగాణ చిగురుటాకులా వణికింది. రోడ్లు కొట్టుకుపోయాయి. ఇండ్లు నీటమునిగాయి. కాలనీల్లో నీళ్లు! కండ్లల్లో కన్నీళ్లు! మెదక్ నుంచి నిర్మల్ దాకా, మంజీర నుంచి మానేరు దాకా అన్నిచోట్లా అదే వరద బీభత్స దృశ్యం. ఇంత జరిగినా.. యూరియా గోస పట్టనట్టే వరద యాతన కూడా సర్కారుకు పట్టలేదు. సమస్యను వదిలేసి, సహాయ చర్యలు గాలికొదిలి.. ఇతర అంశాలపై సమీక్షలతోనే సరిపెట్టింది.

కర వర్షాలతో రాష్ట్రం వణికిపోతున్నది. బుధ, గురువారాల్లో కురిసిన అతిభారీ వానలకు కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. నిర్మల్, మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో వర్షం తీవ్ర ప్రభావం చూపింది. వాగులు, వంకలు పోటెత్తి.. చెరువులు తెగిపోయి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు, వంతెనలు, రైల్వే లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. లక్షలాది ఎకరాల్లో పంట నీట మునిగిపోయింది. వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయి రాకపోకలు స్తంభించిపోయాయి. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కరెంటు సరఫరా నిలిచిపోయి అంధకారంలో మగ్గుతున్నాయి. భారీ వరదలకు పదిమందికిపైగా గల్లంతైనట్టు తెలిసింది.వానలతో కామారెడ్డి పట్టం కకావికలమైంది. జిల్లా కేంద్రంలోని వందలాది కాలనీలు నీటి మునిగాయి. కాలు బయట పెట్టే పరిస్థితి లేక దాదాపుగా 40 గంటల పాటు ప్రజలు ఇండ్లకే పరిమితం కావాల్సి వచ్చింది. పట్టణంలో 12 అడుగుల ఎత్తుతో వరద ప్రవహించడంతో ఎన్జీవో, జీఆర్ కాలనీలు భయానక పరిస్థితిలో కొట్టుమిట్టాడాయి. కామారెడ్డి శివారు ప్రాంతంలో పంట పొలాల మీదుగా తన్నుకు వచ్చిన వరద అంతకంతకూ పెరిగి భవనాలను ముంచెత్తుతూ ముందుకు సాగింది. కామారెడ్డి పెద్ద చెరువు ఎన్నడూ లేని విధంగా అలుగు దుంకడంతో సమీప ప్రాంతాల నివాసితులు ప్రాణభయంతో వణికిపోయారు. పదుల సంఖ్యలో వాహనాలు కొట్టుకు పోయాయి. రోడ్లవెంట నిలిచి ఉంచిన లారీలు, భారీ వాహనాలు వరద ధాటికి చెల్లాచెదురయ్యాయి. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత నివాసాలు బురదతో నిండిపోయాయి. రోడ్లు నామ రూపాల్లేకుండా పోయాయి. గ్రామాలు, తండాలు జలాదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భవానిపేట శివారులో ఎర్రగుంట వద్ద చెక్ డ్యామ్ కొట్టుకుపోయి గ్రామాన్ని తాకుతూ పెద్ద వాగు ప్రమాదకరంగా ప్రవహించింది. ఎల్లారెడ్డి నుంచి హైదరాబాద్ మార్గంలో చెరువు తెగి రాకపోకలు బందయ్యాయి. నాగిరెడ్డిపేట మండలం నడిమితండాలో గిరిజనులు బుధవారం వరదలో చిక్కుకొని ఆర్తనాదాలు చేశారు. కామారెడ్డి మండలం లింగాయిపల్లి శివారులో వరదలో నలుగురు, చిన్నమల్లారెడ్డి చెరువు వద్ద ముగ్గురు చిక్కుకోగా రక్షణ దళాలు కపాడాయి. కామారెడ్డి నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాకు వెళ్లే మార్గంలో పాల్వంచ వాగు ఉగ్రరూపం దాల్చి రాకపోకలు నిలిచి పోయాయి. బొగ్గు గుడిసె సమీపంలో ఎన్‌హెచ్ పనులు చేస్తున్న 8 మంది బీహార్ కూలీలు, గున్కుల్‌లో కోళ్ల ఫారంలో ముగ్గురు చిక్కుకోగా రక్షణ దళాలు కాపాడాయి. రాజంపేటలో గోడ కూలి ల్యాబ్ టెక్నీషియన్ చనిపోయాడు. జిల్లా వ్యాప్తంగా 36కు పైగా చెరువులు తెగినట్టు ఇరిగేషన్ శాఖ ప్రకటించింది. మంజీరా ఉగ్రరూపం, నిజాంసాగర్ గేట్లు ఎత్తి దిగువకు లక్షన్నర క్యూసెక్కులు వదలడంతో దిగువన అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయి.

కామారెడ్డిలో కురిసిన అత్యంత భారీ వర్షానికి ఎన్‌హెచ్ 44 నామరూపాల్లేకుండా కొట్టుకుపోయింది. భిక్కనూర్ మండలం జంగంపల్లి వద్ద రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రోడ్డు మధ్యలో 20 అడుగుల వెడల్పుతో భారీ గుంత ఏర్పడింది. బుధవారం ఉదయం నుంచే హైవేపై వరద పెరగడంతో పోలీసులు వాహనాలను నియంత్రించారు. వెనక్కి వెళ్లలేక, ముందుకు కదల్లేక గంటల కొద్దీ వాహనదారులు నరకయాతన పడ్డారు. భిక్కనూర్ మండలం రామేశ్వరపల్లి శివారులో భిక్కనూర్ %-% తలమడ్ల రైల్వే స్టేషన్ మధ్య వరద ఉధృతికి రైల్వే ట్రాక్ కొట్టుకు పోయింది. 10 మీటర్ల పొడవునా పట్టాలు తెగిపోవడంతో రైళ్ల పోకలను సౌత్ సెంట్రల్ రైలే నిలువరించింది. బుధవారం పలు రైళ్లను రద్దు చేయగా గురువారం నుంచి మహారాష్ట్రకు వెళ్లే రైళ్లను దారి మళ్లిస్తున్నారు.

నిర్మల్ పట్టణంలోని చాలా కాలనీలు నీట మునిగాయి. జీఎన్ఆర్ కాలనీవాసులు ఇండ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. కుంటాల మండలం జలదిగ్బంధంలో చిక్కుకున్నది. నిర్మల్ పట్టణం, మండలంలో అత్యధికంగా 33 సెంటీమీటర్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు ఉప్పొంగి చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు కొట్టుకుపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే పాత జాతీయ రహదారి పూర్తిగా కొట్టుకుపోయింది. బాసర మండలం బిద్రెల్లి వద్ద వాగు ఉధృతికి భైంసా -నిజామాబాద్ వైపు రాకపోకలు నిలిచిపోయాయి. మునిపెల్లిలో పశువుల కాపరి వాగులో చిక్కుకుపోగా ఎన్డీఆర్ఎఫ్ బృందం కాపాడింది. వరద పోటెత్తడంతో కడెం, స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు.

మెదక్ జిల్లాలో 40 ఏండ్లలో ఎన్నడూ పడని విధంగా బుధవారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు, చెరువులు, ప్రాజెక్టులు ఉప్పొంగాయి. జిల్లాలోని దూప్‌సింగ్ తండా రెండు రోజులుగా జలదిగ్బంధంలో చిక్కుకున్నది. హవేళీ ఘనపూర్ మండలం రాజ్‌పేటకు చెందిన సత్యనారాయణ, యాదగౌడ్ ఇద్దరూ ఆటోల్లో మెదక్‌లో ఉన్న వాళ్ల పిల్లలను తీసుకొచ్చేందుకు బయలుదేరగా, మార్గమధ్యలో నక్కవాగు దాటుతూ వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. వీరిద్దరూ కరెంటు స్తంభాన్ని పట్టుకొని నాలుగు గంటల పాటు తమను కాపాడాలని వేడుకున్నారు. జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వరద ఉధృతి మరింత పెరిగి కరెంటు స్తంభం కొట్టుకుపోవడంతో చనిపోయారు. నిజాంసాగర్ గేట్లు ఎత్తి వరదను వదలకపోవడంతో అనేక గ్రామాల్లో పంటలు నీటమునిగాయి. వాడి నుంచి రాజపేట వరకు మార్గమధ్యలో రోడ్లు ధ్వంసమయ్యాయి. కరెంటు స్తంభాలు విరిగి రోడ్లపై పడ్డాయి. రెండు రోజులుగా హవేళీఘన్‌పూర్ మండలంలో ఐదు గ్రామాలకు విద్యుత్తు, తాగునీటి సరఫరా నిలిచిపోయింది. రేగోడ్ మండలం మర్పల్లిలో బండి హరికృష్ణ(22) మంగళవారం చనిపోగా బుధవారం అంత్యక్రియలకు గొల్ల వాగు దాటే వీలు లేక ఎక్స్‌కవేటర్, ట్రాక్టర్ సాయంతో అంత్యక్రియలు చేశారు. మెదక్-శమ్నాపూర్ వద్ద రైల్వే ట్రాక్ కుంగిపోయింది.

ట జిల్లా కేంద్రం చిగురుటాకులా వణికిపోయింది. పలు కాలనీలు నీట మునిగాయి.కొత్త బస్టాండ్ నుంచి మోడ్రన్ బస్టాండ్ మధ్య రోడ్డు వెంబడి బ్రిడ్జిపైన నీరు చేరి రాకపోకలు స్తంభించిపోయాయి. కోమటి చెరువు ఉధృతికి శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. సీతారామాంజనేయ థియేటర్ వద్ద రోడ్డుపై నీళ్లు చేరి ప్రజలు ఈత కొట్టుకుంటూ రోడ్డు దాటారు. చిన్ననిజాంపేటకు చెందిన రైతులు రాజు, గోపాల్, సుదర్శన్ వ్యవసాయ పనులకు వెళ్లి చెరువు ఉధృతికి చిక్కుకుపోయి రాత్రంతా అక్కడే ఉండగా గురువారం ఉదయం ఎన్డీఆర్ఎఫ్ బృందం రక్షించింది.కాప్టర్ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. నర్మాలలో మానేరువాగు ప్రవాహంలో చిక్కుకున్న ఐదుగురు రైతులను ఆర్మీ హెలికాప్టర్ ద్వారా రక్షించారు. వీరు బుధవారం మధ్యాహ్నం పశువులను మేపేందుకు వెళ్లి వాగులో చిక్కుకొని ఎత్తయిన గడ్డమీద ఉండిపోగా డ్రోన్ ద్వారా అధికారులు ఆహారం అందించారు.కామారెడ్డి జిల్లాలో గడిచిన 48 గంటల్లో 65 సెం.మీ ఆల్‌టైమ్ రికార్డ్ వర్షపాతం నమోదైంది. బుధవారం రాత్రి 49.48 సెం.మీ, గురువారం మరో 16 సెం.మీ వర్షం కురిసింది. రెండు రోజులుగా కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో సగటున 60 సెం.మీకు పైగా వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లా రాజాంపేటలో రికార్డు స్థాయిలో 49.48 సెం.మీ, ఇదే జిల్లా నాగారెడ్డిపేటలో 33.54 సెం.మీ, కామారెడ్డిలో 33.51 సెం.మీ, నిర్మల్ జిల్లా నిర్మల్ రూరల్‌లో 33.28, కామారెడ్డి భిక్కనూర్‌లో 32.98, సదాశివనగర్ 31.98, లింగంపేట 31.64, తాడ్వాయి 31.47 సెం.మీ చొప్పున నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. జూన్‌లో 20 శాతం లోటు వర్షపాతం నమోదైనా జూలై, ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో ఈ సీజన్‌లో 25 శాతం అధిక వర్షపాతం నమోదైంది. జూన్‌లో సాధారణ వర్షపాతం 130.3 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 104.2 మి.మీ మాత్రమే కురిసింది. జూలైలో సగటు వర్షపాతం 227.4 మి.మీకి గాను 237.9 మి.మీ కురిసింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 215.8 మి.మీ కాగా గురువారం నాటికే 349.6 మి.మీ నమోదైంది. ఇది సాధారణం కంటే 80 శాతం, నిరుడితో పోలిస్తే 102 శాతం అధికమని వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. గనుల్లో వాహనాలు నిలిచిపోయాయి.

మరో 3 రోజులు భారీ వర్షాలు..

అల్పపీడన ప్రభావానికి తోడు ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి ప్రభావంతో మరో 3 రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, కొమురంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్-భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. శనివారం కొమురంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న-సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్-భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, హైదరాబాద్, యాదాద్రి-భువనగిరి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# సాగర్ 26 గేట్లు ఎత్తివేత



ప్రవాహం కొనసాగుతోంది. 26 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి ఎన్ఎస్పీ అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు .ఎగువ ప్రాజెక్టులు జూరాల, సుంకేసుల నుండి భారీ వరద ప్రవాహం కొనసాగుతుండటం, జలాశయాలు పూర్తిగా నిండిఉండటంతో శ్రీశైలం ప్రాజెక్టుకు 2,62,912 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది.ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం,కుడిగట్టు విద్యుత్ కేంద్రం,9 స్పిల్ వే గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 3,18,791 క్యూస్సెక్కుల నీటిని నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ జలాశయం 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,01,604 క్యూస్సెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

సాగర్ ప్రాజెక్టు నీటి సమాచారం

సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 586.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 303.9495 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,454 క్యూస్సెక్కుల నీటిని ,కుడి కాలువ ద్వారా 9019 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగడం లేదు , ఎస్.ఎల్.బి.సి 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూస్సెక్కుల నీటిని రిజర్వాయర్ నుండి మొత్తం

2,46,777 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ 26 గేట్లు ఎత్తడంతో ప్రాజెక్ట్ అందాలను తిలకించేందుకు బుధవారం పెద్దసంఖ్యలో పర్యాటకులు తరలివచ్చారు. ఎగువన శ్రీశైలం నుంచి భారీగా వరద రావడంతో సాగర్ నిండుకుండలా మారి, ఆహ్లాదం పంచుతోంది. ఇటు గేట్ల నుంచి పాలధారల్లా దూకుతున్న కృష్ణమ్మ కనువిందు చేస్తోంది. మరో దిక్కు సాగర్ సమీపంలో ఉన్న ఎత్తిపోతల జలపాతం సందర్శకుల మదిని దోచుకుంటోంది. సహజ సుందర జలదృశ్యాన్ని చూడడానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు పోటెత్తుతున్నారు.

సత్యమేవ జయతే



## ఎల్ ఒసి ని అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా... ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వైద్య ఖర్చుల నిమిత్తం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో 6 వార్డు కు చెందిన మూడవత్ దేవేందర్ మరియు ఖలీద్ సయ్యద్ కు మంజూరైన రూ. 2,50,000 రూపాయల ఎల్ ఒ సి ని గురువారం తన అధికార నివాసంలో అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మరియు 6వ వార్డ్ ఇంచార్జీ పరశురాం నాయక్ నరేందర్ నాయక్ అన్సారి గారు, రమేష్ రఘుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది.

### విఘ్నాధిపతి వినాయక.

### తొలి పూజ నీకే గణపయ్య...



### గాంధీ కాలనీ వాసి తెలుగు నాగజ్యోతి..

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ముక్కోటి దేవుళ్ళలో వినాయకుడు ప్రత్యేకమని వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీ కాలనీ వాసి తెలుగు నాగ జ్యోతి అన్నారు. గురువారం నాడు కాలనీలోని విఘ్నేశ్వరునికి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ కల గణాలకు అధిపతి.. తొలి పూజలు అందుకునే దేవుడు వినాయకుడు అన్నారు. అందుకే విఘ్నలను తొలగించి చల్లగా చూడాలని ప్రతి ఏట ఆయన విగ్రహాలను ప్రతిష్టించి దేవ రాత్రులు పూజలు చేసి నిమర్జనం చేస్తారని ఆమె అన్నారు. ముక్కోటి దేవులలో వినాయకుడు ప్రత్యేకమని ఆమె తెలిపారు. త్రిమూర్తుల దగ్గర్నుంచి అందరూ దేవుళ్ళు వినాయకుని పూజించే వాళ్లే అని తెలుగు నాగజ్యోతి అన్నారు. ఏ పనులు మొదలుపెట్టిన ఎలాంటి దుష్ట శక్తులు రాకుండా చూడాలని విఘ్నేశ్వరుడినే పూజిస్తారని నాగజ్యోతి తెలిపారు. అలా మనం చేసే పనుల్లో ఏ అడ్డంకులు రాకుండా అన్ని దుష్టశక్తులను తొలగించే దేవుడు వినాయకుడన్నారు. కాబట్టి విఘ్నదిపతి అన్న పేరు ఉందని తెలిపారు. శివుడు కూడా ఏదైనా పని మొదలు పెట్టేముందు వినాయకుడికి పూజ చేస్తాడని పురాణాల్లో ఉందని ఆమె తెలిపారు. ఈ తొమ్మిది రోజులు మండపాలలో కొలువైన గణపయ్యకు పూజలు, పండ్లు, కాయలు, ఆకులతో ఘనంగా పూజలు చేస్తారని ఆమె తెలిపారు. చేసే ప్రతి పూజకు ఒక పరమార్థం ఉంటుందని వినాయకుని ప్రతిష్టించే వాళ్లు ఇవన్నీ పాటిస్తే పూజా ఫలితం దక్కుతుందని నమ్మకం. అందరి కష్టాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని ఆమె తెలియజేశారు..

### జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో వన మహోత్సవం..

### మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్, ఎస్పీ..

### చెట్లు మానవ జీవితానికి ఊపిరి వంటివి ః జిల్లా కలెక్టర్..

### సమాజ శ్రేయస్సు కోసం వన మహోత్సవం ః జిల్లా ఎస్పీ..

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో వన మహోత్సవం నిర్వాహణ.మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ.ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం చాలా ముఖ్యం అని తెలిపినారు. "చెట్లు మన జీవితానికి ఊపిరి వంటివి. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యవసరం. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ లో కూడా భాగం అవ్వడం చాలా సంతోషం గా ఉంది. "పోలీస్ సిబ్బంది కేవలం లా అండ్ ఆర్డర్ చూసుకోవడమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో, పోలీస్ క్వార్టర్స్ లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో అస్సిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి జిల్లా అదనపు ఎస్పీ (డిటిసి ప్రిన్సిపాల్) పివి మురళీధర్, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది అంతా కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సత్యమేవ జయతే జహీరాబాద్ ఆగస్టు 28 : పట్టణం లోని వికలాంగుల హక్కుల పోరాట సమితి కార్యాలయం లో 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ రాయికోటి నర్సిములు మాట్లాడుతూ

అచేతన స్థితిలో ఉన్న వికలాంగ సమాజానికి అస్థిత్వాన్ని ఆత్మగౌరవాన్ని, హక్కుల చైతన్యాన్ని, ధైర్యాన్ని, సైర్యాన్ని అందించిన నాయకుడు, పెన్షన్ పెంపుకు ప్రధాన కారకుడు, తెలుగు రాష్ట్రాలు ప్రకటించిన ఆసరా, చేయూత పథకాలకు ఆద్యుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.ప్రపంచ భూ భాగంలో ఎక్కడా కూడా లక్షలాది మంది వికలాంగులతో ఉద్యమం జరగలేదు. అది ఒక్క తెలుగు నేల మీదనే జరిగింది. అలాంటి గొప్ప మానవీయ ఉద్యమ నిర్మాత మందకృష్ణ మాదిగ అన్నారు. ఆ ఉద్యమానికి సారథ్యం వహించింది వికలాంగుల హక్కుల పోరాట సమితి.ఆవిర్భవించిన రోజు సందర్భంగా వికలాంగులను ఏకం చేసి, వారిని ఒక పోరాట శక్తిగా మలిచి పాలకులను శాసించి, పలు డిమాండ్లను సాధించిన రోజు ఆగస్టు 28 అన్నారు. వికలాంగులకు 4 వేల పెన్షన్ తెలంగాణలో, 6 వేలు ఆంధ్రప్రదేశ్లో పొందుతున్నారంటే, అది పాలకులో, పార్టీలో ఇచ్చిన ఫలితం కాదు ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాటం సాధించిన పోరాట ఫలితం.. అలా చేసిన ఎన్నో పోరాటాలను గుర్తుచేస్తూ దివ్యాంగ సోదరులందరికీ మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాలు వసీమా డివిజన్ నాయకురాలు విజయలక్ష్మి నాయకులు సంగమేశ్వర్, రాములు, చిన్న తదితరులు పాల్గొన్నారు.




## త్వరలో లక్ష్మీదేవి పల్లె రిజర్వాయర్ ప్రారంభం.

### షాద్ నగర్, పరిగి నియోజకవర్గాల ప్రాంతాలకు నీరందిస్తాం...

### లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ తో వ్యవసాయం సస్యశ్యామలం.

### పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యేలు డా టి.రామ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ ల మీడియా సమావేశం.

### రూ. 20వేల కోట్ల నిధులు కేటాయించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు.

### మన ప్రాంత ప్రయోజనాలకు న్యాయం చేస్తామని స్పష్టీకరణలి

.. సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..షాద్ నగర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ త్వరలో సాకారం కానుందని, పట్టుపడితే విడవం.. నీళ్లు వచ్చేదాకా ఊరుకోమని పరిగి ఎమ్మెల్యే డా.టి రామ్మోహన్ రెడ్డి మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, లు స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ

పాలమూరు రంగా రెడ్డి ప్రాజెక్ట్ పాత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మంజూరు అయినప్పటికీ గత ప్రభుత్వం కెసిఆర్ ముఖ్యమంత్రి నిర్లక్ష్యం చేయడం జరిగింది..

రంగా రెడ్డి జిల్లాను కెసిఆర్ పట్టించుకోలేదు..

జిల్లా నుండి నిధులు సమకూర్చుకోని జిల్లాను అభివృద్ధి చేయలేదు.. గతః ప్రభుత్వం పై నేను ఎమ్మెల్యే శంకర్ పోరాటం చేసాం..ఇప్పుడు కూడా ప్రభుత్వం పై వత్తిడి తేవడానికి అన్ని విధాలుగా పని చేస్తున్నాం.ప్రాజెక్ట్ డీపీఆర్ సిద్ధం అయినది అని, కావలసిన విధాలుగా నిధులు 20 వేల కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే ప్రకటన చేశారని తెలిపారు..గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదు .. కొందుర్గు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు 2.8 టీఎంసీ వరకు మంజూరు



అయిందని..ఈ ప్రాంతానికి 4 లక్షల ఎకరాల వరకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నామని తెలిపారు..

ఉదండాపూర్ నుండి కాలువల ద్వారా కేపీల్ కి నీళ్లు ఇవ్వడం జరుగుతుంది..గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిధులను వాళ్ల ప్రాంతాలకు తీసుకుపోయిన కుటుంబం కల్వకుంట్ల కుటుంబం ..

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి పై చర్చలో భాగంగా %ఖజ=% చేసిన అవినీతి బయట పడుతుంది అని తెలిపారు.

త్వరలో 20 వేల కోట్ల నిధులు కేటాయించి త్వరలో పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినది.

కొందుర్గు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కేవలం సాగునీరు కోసమే కాదు త్రాగునీరు లక్ష్యంగా ప్రాజెక్టు నిర్మాణం చేపడతాం..

గోదావరి నది నుండి కూడా ప్రాణహిత నుండి మరియు కృష్ణ నది నుండి నీళ్ళు వస్తే కేపీ 670 మీటర్ల ఎత్తులో కేపీల్ ఉంటుంది..

దీని ద్వారా వేరే ప్రాంతాలకు త్రాగునీరు సాగునీరు ఇవ్వడానికి సులభంగా ఉంటుంది..అదేవిధంగా ఆర్ ఆర్ ఆర్ రోడ్డు కు చుట్టు త్రాగునీరు పైప్ లైన్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు..

%===% రోడ్డు పరిగి నియోజకవర్గం మీదుగా పోయి రాబోయే రోజుల్లో ఇక్కడికి రైలు ప్రయాణం కూడా అందుబాటులోకి వస్తుంది అని తెలిపారు..ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు..రాబోయే కాలంలో ఈ ప్రాంతానికి సాగునీరు ఇచ్చే విధంగా కృషి చేస్తామని తద్వారా ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలిపారు..ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఆందోళనలపై అక్రమ కేసులు పెట్టిందని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని తెలిపారు. షాద్ నగర్ తో పాటు చేవెళ్ల, పరిగి, వికారాబాద్ నియోజక వర్గాల ఆయా ప్రాంతాలకు కూడా లాభం చేకూరుతుందని చెప్పారు. సాగునీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రైతులు పొట్టగొట్టి పేర్లు ఊర్లు మార్చి ఈ ప్రాంతానికి రావలసిన నీటిని తమ ప్రాంతానికి తరలించాలని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిఆర్ఎస్ పార్టీని నిలదీస్తాం అని హెచ్చరించారు. కొందుర్గు మండలం లక్ష్మీదేవి పల్లి వద్ద సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు, పట్టుపడితే విడువం ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటాం అని ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి , వీర్లపల్లి శంకర్ లు ధీమా మా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు సాగునీరు రాకుండా చేసిన నాయకులు ఎవరో జనాలకు తెలుసు అన్నారు. ఆనాడు నిస్వార్థంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్లు నిధులు నియామకాల కోసమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును గత పాలకులు పేరు మార్చి పాలమూరు రంగారెడ్డి తీసుకువచ్చారని అన్నారు. వాళ్లకు అధికారం ముఖ్యం మాకు ప్రజా శ్రేయస్సు ముఖ్యం అని స్పష్టం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ద్వారా గోదావరి జలాలను అనుసంధానం చేసేలా కృషి చేస్తాం అన్నారు. అధికారులు నిష్ణాతులైన ఇంజనీర్ల సూచనలతో మంచి రిజర్వాయర్ నిర్మించేలా ఈ ప్రాంతానికి మేలు చేస్తామని స్పష్టం చేశారు. సొంత డిజైన్లతో కాళేశ్వరం కట్టి కూలేశ్వరంల మార్చారనీ అధికారం అడ్డుపెట్టుకొని వాళ్ల ప్రాంతానికి సాగునీరు తరలించకపోయారని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం 20వేల కోట్ల నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం కేపీ లక్ష్మీ దేవి పల్లి ప్రాజెక్టు కట్టే స్థలం పద్మారం వద్దకు వెళ్లి పరిశీలించారు..

మ్యాపుల ద్వారా అధికారులు ప్రాజెక్టును వివరించారు...

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులుపాల్గొన్న ఇరింషన్ అధికారులురంగారెడ్డి హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, పుస్కర్,చేవెళ్ల సీతారామ్ , రేణుక పాల్గొన్నారు.. మరియు బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు పరిగి మార్కెట్ కమిటీ చైర్మెన్ పరశురాం రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ లాల్ కృష్ణ హనుమంతు ముదిరాజ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆంజనేయులు భీమ్ రెడ్డి భరత్ కుమార్

షాద్ నగర్ నాయకులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, రాజు, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కేకే కృష్ణ, వీర్లపల్లి అన్వర్ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధ్యాయులు విధుల పట్ల అంకితభావంతో పని చేయాలి..

### ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలకు మెలకువలు గుర్తించాలి.

### విద్యార్థులు సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో ఉపాధ్యాయులు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు. సమాజాన్ని మార్చాల్సిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.






సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి లు పాల్గొన్నారు..

# రోబోల యుగానికి కెరియర్ రోడ్!

**అత్యాధునిక సాంకేతికతలు దూసుకొస్తూ వివిధ రంగాల్లో పెనుమార్పులు తెస్తున్నాయి. ఉద్యోగాల తీరుతెన్నులను గణనీయంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ పరిణామం ముందు ముందు ఇంకా వేగవంతమవుతుంది. అందుకే సంప్రదాయ పంథాలో కెరియర్ ప్రణాళిక చేద్దామంటే ఇప్పుడు ఏమాత్రం సరిపోదు. నవతరం విద్యార్థులు తాము ఎదుర్కొనబోయే సవాళ్లకు దీటుగా తయారవ్వాలి. అందుకే భవిష్యత్ సామర్థ్యాలు నేర్చుకుంటూ.. వాటికి సానపెట్టుకునేలా కెరియర్ ఎంపిక ఉండాలి!**





ఒక అభ్యర్థిని ఉద్యోగానికి ఎంపిక చేయాలంటే పరీక్షలు పెట్టి, మార్కుల లెక్కలు కట్టి, ఇంటర్వ్యూకి పిలిచి నఖశిఖ పర్యంతం పరిశీలిస్తారు. పరిజ్ఞానాన్ని తెలుసుకోడానికి పలు ప్రశ్నలు వేస్తారు. భవిష్యత్తులో సెలక్షన్లు అలాంటి సంప్రదాయ పద్ధతుల్లో ఉండవు. రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తదితర టెక్నాలజీల సాయంతో వ్యక్తి ప్రజ్ఞను వేగంగా అంచనా వేస్తారు. అంతర్జాలంలో అనంతంగా అందుబాటులో ఉన్న సమాచారంలో అవసరమైనదాన్ని తీసుకొని ఉపయోగించుకోగలిగిన సామర్థ్యాలను లెక్కగడతారు. సమాచార నిల్వ, ప్రాసెసింగ్‌ల్లో యంత్రాలను దాటి మనిషి నిలబడలేడు. కానీ సృజనాత్మకంగా, మానవీయ కోణంలో ఆలోచించగలిగిన తీరు మాత్రం మనిషికే సొంతం. రాబోయే తరాలు అలాంటి నైపుణ్యాలను నేర్చుకుంటేనే అవకాశాలను అందుకోగలుగుతాయి. నిజానికి రానున్న కాలంలో చదువులు, ఉద్యోగాల రూపమే మారిపోబోతోంది. ఇప్పుడున్న వాటిల్లో 75 శాతం వరకూ మాయమైపోతాయి. కొత్త కొత్త పేర్లతో ఎన్నో కోర్సులు, ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. ఏం వస్తాయో, ఎలా వస్తాయో తెలియని వాటికి ఎలా సిద్ధం కావాలి? ఈ ప్రశ్నకు సమాధానమే ఇంటర్ డిసిప్లినరీ విధానం. అంటే పరస్పరాధారితంగా ఉన్న ఒకటి కంటే ఎక్కువ విజ్ఞాన శాఖల్లో సామర్థ్యాన్ని సంపాదించడం. దీనికి ఆదరణ పెరుగుతోంది. కాబట్టి, దీనికి తగ్గట్టుగా కెరియర్ ప్లానింగ్ ఉండాలి. అలాగే నేటి పోటీ ప్రపంచంలో పిల్లలు రాణించాలన్నా, భవిష్యత్తులో చక్కటి కొలువులో స్థిరపడాలన్నా చిన్నప్పటి నుంచే వారికి కొన్ని నైపుణ్యాలు, సామర్థ్యాలను నేర్పించాలి.

### పిల్లలకు నేర్పించాల్సిన నైపుణ్యాలు

పరిశీలన (అబ్జర్వేషన్): పిల్లలకు పరిశీలనా శక్తి పెరిగేలా చేయాలి. ఇంట్లో ఉన్నా, పార్కుకు లేదా ఏదైనా కొత్త ప్రాంతానికి తీసుకెళ్లినా వాళ్లను అక్కడున్న పరిసరాలను జాగ్రత్తగా గమనించమనాలి. దాన్నుంచి వాళ్లేం గ్రహించారో చెప్పమనాలి. అప్పుడప్పుడూ వారితో చర్చించాలి. పిల్లలు పాఠశాల వెలుపల, బయట రెండుచోట్లా తమ పరిశీలనా శక్తిని పెంపొందించుకునేలా చూడాలి.

వినగలిగే నేర్పు (లిసనింగ్): ఎదుటివారు చెప్పేది శ్రద్ధగా విని, అర్థం చేసుకుని తమకు కావాల్సిన విధంగా పిల్లలు ఉపయోగించుకోగలగాలి. చాలామంది పూర్తిగా వినకముందే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది సరికాదు. పిల్లలకు ఈ స్కిల్స్ అలవడాలంటే కథలు చెబుతూ, మధ్యలో వాళ్లను ప్రశ్నించాలి. తద్వారా చెప్పింది వాళ్లు వింటున్నారా? ఏం అర్థం చేసుకున్నారు లాంటివి తెలుస్తాయి.

చదవడం (రీడింగ్): పాఠ్య పుస్తకాలే కాకుండా, పాఠ్యేతర పుస్తకాలు చదివేలా పిల్లలను ప్రోత్సహించాలి. ఇది వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి జరగాలి. ప్రాథమిక స్థాయిలో ఉంటే కథల పుస్తకాలు, హైస్కూల్ స్థాయి విద్యార్థులైతే సైన్స్ ఫిక్షన్ లేదా సోషల్ స్టడీస్‌కు సంబంధించిన జనరల్ పుస్తకాలు, వాళ్ల ఆసక్తిని బట్టి చదివేలా చూడాలి. ఇలా చదవడం వల్ల అవగాహనా శక్తి, భాషపై పట్టు పెరుగుతాయి.

రాయడం (రైటింగ్): రాయడం అంటే భావ వ్యక్తీకరణ. భావాన్ని అవతలి వారికి అర్థమయ్యేలా చెప్పగలగాలి. అందుకు రాయడం ఒక మార్గం. కాబట్టి పిల్లల్లో రిన్ స్కిల్స్ పెంపొందించాలి. వివిధ వ్యాస రచన, ఇతర పోటీల్లో పాల్గొనేలా చేయాలి. వ్యక్తపరిచే సామర్థ్యాన్ని వృద్ధి చేసుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సాయం చేయాలి.

ఏకాగ్రత (కాన్సన్‌ట్రేషన్): పని ఏదైనా దాన్ని ఏకాగ్రతతో చేయడం పిల్లలకు అలవాటు చేయాలి. ఉదాహరణకు అన్నం తింటుంటే ఆ రుచిని ఆస్వాదించాలి. తరగతిలో టీచర్ పాఠం చెబుతున్నట్లయితే శ్రద్ధగా వినాలి. అర్థం చేసుకోవాలి. ఏవైనా సందేహాలు వస్తే ఉపాధ్యాయుడిని అడిగి నివృత్తి చేసుకోవాలి.

అవగాహన (కాంప్రహెన్షన్): ఏదైనా చదివినప్పుడు/ విన్నప్పుడు/ చూసినప్పుడు పిల్లలు దానిపై సొంత అవగాహన ఏర్పరచు కోగలగాలి.

### ఉద్యోగసాధనలో ఇది చాలా అవసరం.

విశ్లేషణ (అనలిటికల్): పిల్లలకు విశ్లేషణా సామర్థ్యాలు (అనలిటికల్ స్కిల్స్) కూడా ఉండాలి. చదివిన విషయాన్ని వివిధ కోణాల్లో ఎలా ఆలోచించి, విశ్లేషించుకోవాలో నేర్పించాలి.

అనువర్తన (అప్లికేషన్): ఏ అంశాన్నయినా నేర్చుకోవడం ఒక్కటే కాదు. దాన్ని ఉపయోగించి చుట్టూ ఉన్న సమస్యలకు పరిష్కారం కనుక్కోగలగాలి. దీన్ని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెంపొందించాలి.

### రేపటికి దీటుగా రాణించాలంటే!

రాబోతున్న రోబోటిక్ విప్లవాన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లలకు అలవర్చాల్సిన కొన్ని ఫ్యూచరిస్టిక్ (భవిష్యత్) సామర్థ్యాలున్నాయి. లైఫ్ స్కిల్స్‌లో భాగంగా ఇప్పటికి ఉన్నవాటితోపాటు కొత్తగా కొన్నింటిని నేర్పించాలి.

విమర్శనాత్మకంగా ఆలోచించడం (క్రిటికల్ థింకింగ్): శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం కారణంగా సామాజిక మాధ్యమాల్లో అధిక సమాచారం పోగవుతోంది. అందులో ఏది ఎంచుకోవాలి? ఎంత తీసుకోవాలి, పరిణామాలేంటి అని విమర్శనాత్మకంగా ఆలోచించగల సామర్థ్యం పిల్లలకు ఉండాలి. కేవలం పాఠాల పరిజ్ఞానానికి పరిమితం కాకూడదు. ప్రశ్నించే తత్వాన్ని పిల్లలకు అలవాటు చేయాలి. దాని వల్ల విమర్శనాత్మకంగా ఆలోచించగలిగే సామర్థ్యం వారిలో పెరుగుతుంది.

సామాజిక ప్రజ్ఞ (సోషల్ ఇంటలిజెన్స్): చుట్టూ ఉన్న వ్యక్తుల ఆలోచనలను, హావభావాలను పిల్లలు సరిగా అర్థం చేసుకునేలా చూడాలి. ఇంటర్నెట్ వాడకం విస్తృతమైన నేటి పరిస్థితుల్లో అవతలి వ్యక్తిని చూడకపోయినా వారు పంపిన సమాచారాన్ని బట్టి అవగాహన ఏర్పరచుకోగలగాలి. వారి మన్నన, విశ్వాసం పొందాలి. అప్పుడే వ్యక్తులతో దృఢమైన బంధాలు ఏర్పడతాయి. ఇలాంటి సామాజిక ప్రజ్ఞను పిల్లల్లో ఎలా పెంపొందించాలంటే – పిల్లలకు చిన్నప్పటి నుంచి కథలు చెప్పాలి. అందులోని పాత్రల ఆలోచనలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకునే అవకాశం కల్పించాలి. అలాగే ఇంటికి బంధువులు, స్నేహితులు రాగానే పిల్లలను లోపలికి పొమ్మనడం, పుస్తకం చదువుకోమనడం సరికాదు. నలుగురితో కలవనివ్వాలి. అవతలి వ్యక్తిని ఆకట్టుకోవడం, విశ్వాసాన్ని పొందడం వంటి సామాజిక ప్రజ్ఞలను పిల్లల్లో పటిష్ఠం చేయాలి.

మిశ్రమ సంస్కృతీ సామర్థ్యం (క్రాస్ కల్చరల్ కాంపిటెన్సీ): ప్రపంచీకరణ నేపథ్యంలో నిత్యం విభిన్న దేశాలు/ ప్రాంతాలు, సంస్కృతుల నుంచి వచ్చిన వ్యక్తులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. సహోద్యోగుల సంస్కృతిని సరిగా అర్థం చేసుకోగలగాలి. అప్పుడే వారు బహుళ సంస్కృతుల్లో ఇమడగలుగుతారు. పిల్లలను ప్రాంత, కుల, మత, వర్గ భేదాలకు దూరంగా ఉంచాలి. సంకుచితమైన భావాలను వారిపై రుద్దకూడదు. తమ సంస్కృతి, భాషలను అభిమానిస్తూనే అవతలి వ్యక్తులతో సామరస్యంగా వ్యవహరించే సామర్థ్యాన్ని పిల్లల్లో పెంపొందించాలి.

బహుళ సబ్జెక్టుల పరిజ్ఞానం (ట్రాన్స్‌డిసిప్లినారిటీ): ఈ పోటీ ప్రపంచంలో పిల్లలకు అనేక డిసిప్లిన్స్ తెలిసి ఉండాల్సిందే.

అన్ని సబ్జెక్టులపై కనీస పరిజ్ఞానం ఉండాలి. సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి ట్రాన్స్‌డిసిప్లినారిటీ అవసరం. అంటే పిల్లల్లో ఇచ్చిన విషయాన్ని విశ్లేషించుకోవడం తెలిస్తేనే ఒక సబ్జెక్ట్‌కి మరొక సబ్జెక్ట్‌కి అనుసంధానం ఏమిటో వాళ్లకు అర్థమవుతుంది.

సహానుభూతి (ఎంపతీ): అవతలి వ్యక్తుల స్థానంలో తమను ఊహించుకుని, వారి ఆలోచనలను అర్థం చేసుకోగలిగే సామర్థ్యం పిల్లలకు ఉండాలి. మనుషుల మధ్య సంబంధాలు పటిష్ఠంగా ఉండాలంటే సహానుభూతి చాలా అవసరం. వీలున్నప్పుడు వారిని అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు తీసుకు వెళ్లాలి. సమాజంలో రకరకాల అవసరాలు/ సమస్యలు ఉన్న పిల్లలు/ వ్యక్తులు ఉంటారు. పిల్లలను వాళ్ల వయసుకు తగినట్లు ఆయా ప్రాంతాలకు తీసుకువెళ్తే అక్కడి వ్యక్తుల కోణంలో వారిని అర్థం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. పరిస్థితులకు అనుగుణంగా మారడం (మెంటల్ ఎలాస్టిసిటీ): మార్పులకు అనుగుణంగా మారి మసలగల సామర్థ్యాన్ని పిల్లల్లో పెంచాలి. దాన్నే ఎడాప్టబిలిటీ అంటారు. అంటే పరిస్థితుల ప్రకారం సర్దుకుపోవడం. దీనికి మానసికంగా సిద్ధం కావడాన్ని మెంటల్ ఎలాస్టిసిటీ అంటారు. ఉదాహరణకు స్కూల్లో పిల్లల సెక్షన్ మారిస్తే తమ స్నేహితులు దూరమవుతారని బాధపడతారు. కానీ కొత్త సెక్షన్‌లో కొత్త స్నేహితులు ఏర్పడతారనే ఆలోచన కలిగించాలి. మార్పు ఎంత అనివార్యమో, దాన్ని ఎలా ఆహ్వానించాలో, అందులోని మంచిని ఎలా అంగీకరించాలో, చెడు ఉంటే ఎలా దూరం పెట్టాలో పిల్లలకు నేర్పించాలి.

సంక్లిష్ట సమస్యల పరిష్కారం (కాంప్లెక్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్): సంక్లిష్టమైన సమస్యలు వచ్చినప్పుడు విభిన్నంగా ఆలోచించటం అవసరం. వినూత్న పరిష్కారాలను కనుక్కోగలిగిన లేటరల్ థింకింగ్ పిల్లల్లో పెంపొందించాలి.

# మౌఖిక విజయానికి ముందస్తు వ్యూహం! నైపుణ్యా



**మార్కుల్లో మనమే టాప్ మౌఖికం (ఇంటర్వ్యూ) మనకు లెక్కే లేదు అంటూ తల ఎగరేస్తే మొదటికే మోసం వచ్చేస్తుంది. ఇంటర్వ్యూ తలరాతలను తారుమారు చేసేస్తుంది. అడుగు దూరం వరకు వచ్చిన ఆఫర్ లెటర్‌ను అందకుండా చేసేస్తుంది. అప్పటికప్పుడు జవాబులు అవే వస్తాయనే అతి విశ్వాసానికిపోతే అనర్థం తప్పదు. సబ్జెక్టు ఒకసారి చూసుకుంటే సరిపోతుందనే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే నష్టం ఖాయం. అందుకే ఇంటర్వ్యూ బోర్డును ఆకట్టుకోవాలంటే సబ్జెక్టుతోపాటు ఆయా సంస్థల గురించి తెలుసుకోవాలి. మన గురించి మనం మార్కెట్ చేసుకోవడం నేర్చుకోవాలి.**

ఇంజినీరింగ్ కళాశాలల్లో మొదలైన క్యాంపస్ రిక్రూట్‌మెంట్లకు హాజరయ్యే అభ్యర్థులు, ప్రైవేటు కంపెనీల్లో హెచ్ఆర్ రౌండ్‌ను ఎదుర్కొనేవారు ఈ అదనపు సన్నద్ధతను అనుసరిస్తే విజయం వారి వెంటే వస్తుంది.

ఏసంస్థ అయినా అభ్యర్థి గురించి నేరుగా తెలుసుకోవడానికే ఇంటర్వ్యూ నిర్వహిస్తుంది. సంస్థ అవసరాలకు అభ్యర్థి సరిపోతాడా లేదా అని తెలుసుకోవడమే ప్రధాన లక్ష్యం. కాబట్టి, వేసుకునే దుస్తులు, సాధారణంగా అడిగే ప్రశ్నలకు జవాబులు సిద్ధం చేసుకున్నంతమాత్రాన సరిపోదు. సంస్థ గురించీ, చేరబోయే స్థానం గురించీ తెలుసుకోవాలి.

అభ్యర్థి వివరాలూ, పరిజ్ఞానం సంస్థకు అవసరం కానీ, సంస్థ వివరాలు అభ్యర్థికి ఎందుకు అవసరమవుతాయి? ఈ సందేహం చాలామందిలో ఉంటుంది. కానీ, కంపెనీ విధానం, ఎంపిక చేసుకునేవారిలో ఏం చూస్తుంది వంటి విషయాలను తెలుసుకోవటం వల్ల స్పష్టత వస్తుంది.

ఈ పరిశోధన గానీ, అవగాహన గానీ... సంస్థ అభ్యర్థిలో కోరుకునే అంశాలు తెలుసుకోవడానికీ, అభ్యర్థి తాను సంస్థలో ఇమడగలడో లేదో అర్థం చేసుకోవడానికే కాదు.. మిగతావారితో పోల్చినపుడు ముందంజలో ఉండటానికీ తోడ్పడుతుంది.

ఇంటర్వ్యూ సమయంలో హెచ్ఆర్ అధికారి సందేహాలుంటే అడగమని అభ్యర్థిని అడుగుతుంటారు. అభ్యర్థికి సంస్థ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తీ, ఉత్సుకతా ఎంతవరకూ ఉన్నాయో తెలుసుకోవడమే ఈ ప్రశ్న వెనుక ఉద్దేశం. సంస్థ గురించిన కనీస అవగాహన ఉన్నప్పుడే వేటిని అడగాలో, అడగొచ్చో తెలుస్తుంది. ఇంతకీ ఇంటర్వ్యూకు వెళ్లేముందు ఏ విషయాల గురించి కనీసంగా తెలుసుకోవాలంటే..

### సంస్థ ఏం చేస్తుంది?

ఇది తెలిసిన విషయమేగా అనిపిస్తుంది. ఉదాహరణకు ఒక సాఫ్ట్‌వేర్ సంస్థకు దరఖాస్తు చేసుకున్నారు అనుకుందాం. సాఫ్ట్‌వేర్ అంటే ఒక్క ప్రోగ్రామింగే ఉండదు కదా! కాబట్టి, ఆ సంస్థ దేనిపై పనిచేస్తుందో, ఏ సేవలు అందిస్తుందో క్షుణ్ణంగా తెలుసుకునుండాలి. హైరింగ్ మేనేజర్లు చాలావరకూ.. సంస్థ గురించి ఏం తెలుసో చెప్పమని అడుగుతుంటారు. దాని ఉద్దేశం అభ్యర్థి ఆసక్తి, పరిశ్రమపై అతనికున్న పరిజ్ఞానాన్ని తెలుసుకోవడమే! ఈ ప్రశ్నకు సరైన సమాధానం లేకపోతే.. 'సంస్థ గురించి పట్టించుకునే ఉద్దేశం లేదు.. ఉద్యోగ సాధనే అభ్యర్థి ఏకైక లక్ష్యం' అనే దురభిప్రాయం ఏర్పడుతుంది.

### ఉద్యోగ బాధ్యతలేంటి?

దరఖాస్తు చేసే స్థానానికి సంబంధించిన సమాచారాన్నంతా ఇంటర్వ్యూకు ముందే తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇలా చేయడం ద్వారా ఏయే అంశాలపై సిద్ధమవ్వాలో తెలుస్తుంది. అలాగే సంబంధిత స్థానానికి మీరే ఎలా తగినవారో మెరుగ్గా వివరించడానికి వీలూ ఉంటుంది.

### వినియోగదారులెవరు?

ఒక సంస్థనూ, దాని శక్తిసామర్థ్యాలనూ దాని వినియోగదారులను బట్టి అంచనా వేయొచ్చు. సంస్థ ఏ ప్రొడక్ట్‌లను, సర్వీస్‌లను అందిస్తోందో తెలుసుకోవాలి. సంస్థ వినియోగదారులనూ, వారి అవసరాలనూ అర్థం చేసుకోగలరన్న అభిప్రాయాన్ని కలుగజేయగలగాలి. అప్పుడే పరిజ్ఞానమున్న ఉత్సాహవంతుడైన అభ్యర్థిగా ఇంటర్వ్యూ అధికారి మిమ్మల్ని పరిగణిస్తారు. చాలా సంస్థలు తమ వినియోగదారుల్లో ప్రముఖమైన వారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచుతుంది. ఆ సమాచారం సన్నద్ధతకు పనికొస్తుంది.

### గమనించాల్సినవేంటి?

చాలావరకూ ఇంటర్వ్యూ అధికారులు అభ్యర్థులకు తమ సంస్థ గురించిన ప్రాథమిక సమాచారం తెలిసుండాలని భావిస్తుంటారు. మీరు దానికి అదనంగా పరిశ్రమలో వస్తున్న కొత్త ధోరణుల గురించి కూడా తెలుసుకుని ఉంటే మంచిది. కంపెనీ ఇప్పుడు ఏ స్థానంలో ఉంది, కొత్తగా ఏ మార్పులను చేపట్టబోతోందన్నవాటిపై అవగాహన తెచ్చుకోండి. ఉదాహరణకు– సంస్థ ఏదైనా కొత్త ప్రొడక్ట్‌ను/ సర్వీసులను ప్రవేశపెట్టబోతోందా? వాటికి ఏదైనా గుర్తింపు/ అవార్డులు వచ్చాయా? వంటివి తెలుసుకోవాలి.

### లీడర్లు ఎవరు?

సంస్థ నాయకత్వ బృందంలో ఉన్న సభ్యుల గురించి తెలుసుకోవాలి. అంటే సంస్థలో పెద్ద స్థానాల్లో ఉండి, కీలకపాత్ర పోషించేవారి వివరాలను తెలుసుకోవాలి. మేనేజర్లు, డిపార్ట్‌మెంట్ డైరెక్టర్లు, సీఈఓ.. ఇలా వారి గురించి తెలుసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న ఉద్యోగాన్ని బట్టి ఒక్కోసారి వారిని ఇంటర్వ్యూలో కలిసే అవకాశమూ రావొచ్చు. ఇంటర్వ్యూ అధికారికి మీరు తగినంత సన్నద్ధమై వచ్చారని చెప్పడానికే కాదు.. సంస్థ విలువలు, సంస్కృతి గురించి తెలుసుకోవడానికీ ఈ సమాచారం పనికొస్తుంది. కేవలం సంస్థకు సంబంధించిన ఈ సమాచారంతోనే హెచ్ఆర్‌ను కొంతవరకూ ఆకట్టుకోవచ్చు.

### పరిశోధన ఎలా?

వెబ్‌సైట్లు: ప్రతి కంపెనీకీ తమకంటూ వెబ్‌సైట్ ఉంటోంది. దానిలో సంస్థకు సంబంధించిన పూర్తి సమాచారం ఉంటోంది. కంపెనీ చరిత్ర దగ్గర్నుంచి వారి ప్రొడక్ట్, సర్వీసులు, మేనేజ్‌మెంట్, చివరికి సంస్థ సంస్కృతి మొత్తం అక్కడే దొరుకుతుంది. సాధారణంగా ఈ సమాచారమంతా 'ఎబౌట్ అజ్'లో దొరుకుతుంది. అలాగే కార్పొరేట్ విలువలు, సంస్థ తమ గురించి చెప్పడానికి ఎక్కువగా ఉపయోగిస్తున్న పదాలను గమనించుకోవాలి.

సోషల్ మీడియా: సంస్థలకు సోషల్ మీడియా అకౌంట్లు ఉన్నాయేమో చూసుకోవాలి. వారికి సంబంధించిన ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్.. అన్ని ఖాతాలను చూడాలి. వాటిల్లో చేరొచ్చు కూడా. వినియోగదారులను ఆకర్షించేలా ఏయే పోస్టింగులు పెడుతున్నాయో గమనించడానికి ఇది సాయపడుతుంది.